కారా రచనలు అరుదైనవి: ఆచార్య వెలమల

విశాలాంధ్ర – విశాఖ : కారా రచనలు ఆయన చిత్రించిన జీవన చిత్రాలు ఎంతో అరుదైనవని ఆచార్య వెలమల సిమ్మన్న అన్నారు. అరసం విశాఖ జిల్లా శాఖ విశాఖ పౌర గ్రంథాలయంలో గురువారం ప్రముఖ రచయిత కాళీపట్నం రామారావు కథలు – సమాలోచన అనే అంశంపై సాహిత్య సభ నిర్వహించింది. ఈ కార్యక్రమంలో ఆయన కారా కథా ప్రపంచం అనే అంశంపై మాట్లాడుతూ పాత్రలు మాట్లాడే జీవ భాష, ప్రాంతీయ పలు కుబడులు కథలలోని విషయాలు సామాన్య మానవుల జీవితాలను కళ్ళకు కడతాయని కొనియాడారు. ఈ సభకు అరసం ప్రధాన కార్యదర్శి ఉప్పల అప్పలరాజు అధ్యక్షతవహించి మాట్లాడారు. విశాఖలోనే కారా మాస్టారు ఎక్కువ కాలం లెక్కలు మాస్టారుగా పనిచేస్తూ ఎన్నో కథలు ఇక్కడే రాశారని చెప్పారు. డాక్టర్ డివి సూర్యారావు కారా సాహిత్య జీవితం గురించి వివరిస్తూ కారా కథలు ఎంత ఉన్నతమైనవో మాస్టారి వ్యక్తిత్వం కూడా అంత ఉన్నతమైనదని కొనియాడారు. ఈ సభలో మేడా మస్తాన్ రెడ్డి, శేఖర మంత్రి ప్రభాకర్, అడపా రామక్రిష్ణ, డాక్టర్ మాటూరి శ్రీనివాస్ కారాతో వారికున్న అనుభవాలను పంచుకున్నారు. అరసం కార్యదర్శి పి.శ్యామసుందర్ తొలుత అతిథులను ఆహ్వానించగా, డాక్టర్ క్షేత్రపాల్ రెడ్డి వందన సమర్పణ చేయగా, ఎస్ మురళి, వివిరాజు, బొట్ట అప్పారావు, పల్లా జగదీశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

సామాజిక తనిఖీ గ్రామ సభ

విశాలాంధ్ర – దుంబ్రిగూడ: 2022 – 23 ఆర్థిక సంవత్సరంలో ఇక్కడి మండలం పోతంగి పంచాయితీ పరిధిలోనున్న 36 గ్రామాలో చేపట్టిన 61 రకాల ఉపాధి హామీ పనులపై ఈనెల 3 నుండి సామాజిక తనిఖీ బృందం (సోషల్ ఆడిట్) పరిశీలించడం జరిగింది. పనులకు సంబంధించి స్థానిక సర్పంచ్ వెంకట్రావు, వైస్ సర్పంచ్ జగ్గు నాయుడుల ఆధ్వర్యంలో గురు వారం గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జాతీయ గ్రామీణ ఉపాధి పథకం గిరిజనులకు ఎంతో దోహదపడుతుందని వారు చెప్పారు. ఆర్ ఓ ఎఫ్ ఆర్ పట్టా పొందిన ప్రతి జాబ్ కార్డు దారుడికి 150 రోజులు పని దినాలు ప్రభుత్వం కల్పిస్తుందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంజీఎన్ఆర్ఇజీఎస్ శాఖ ఏపీఎస్ దొరబాబు, సంఘం నాయుడు, డీఆర్పీ గంగాధర్, టెక్నికల్ అసిస్టెంట్ సింహాచలం, సచివాలయం సెక్రటరీ విజయ్, వెల్ఫేర్ నాగేంద్ర, వార్డు మెంబర్లు లక్ష్మణ రావు, ముకుంద, ఫీల్డ్ అసిస్టెంట్లు శాంత కుమారి, డా లిమ్మా పాల్గొన్నారు.

స్పందన ఫిర్యాదుపై మత్స్యశాఖ అధికారులు విచారణ

విశాలాంధ్ర – పాయకరావుపేట: మండలంలోని శ్రీరాంపురం గ్రామ సర్పంచ్ గారా కృష్ణ ప్రసాద్ స్పందనలో జిల్లా కలెక్టర్‌కు ఇచ్చిన ఫిర్యాదు మేరకు మత్స్యకార అధికారులు విచారణ నిర్వహించారు. గ్రామంలోని 300 ఎకరాల్లో ఉన్న పాయకరాని చెరువుకు సొసైటీగా ఏర్పడి గత 30 ఏళ్లుగా కేవలం 40 మంది సభ్యులు మాత్రమే ఉంటున్నారని తెలిపారు. వాస్తవానికి ఎకరాకు 20 మంది సభ్యులు ఉండాలని తెలిపారు. నిబంధనల ప్రకారం సొసైటీలో సభ్యులను చేర్చాలని స్పందనలో జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు మత్స్య శాఖ ఏడి పి.ప్రసాద్, ఏఎఫ్‌సివైఎఫ్ ఉమ్మడి విశాఖ జిల్లా చైర్మన్ మాత గురునాథరావు విచారణ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గారా కృష్ణ ప్రసాద్, ఎఫ్‌డిఓ పి.శృతి, వీఎఫ్ఏ ప్రియాంక పాల్గొన్నారు. అలాగే కుమారపురం పంచాయతీ పరిధిలో నిబంధనలకు విరుద్ధంగా వందల ఎకరాల్లో రొయ్యల సాగు చేస్తున్నారని, దీని కారణంగా కలుషిత బారిన పడుతున్నామని గ్రామానికి చెందిన పలువురు స్పందనలో జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. దీనిపై మత్స్య శాఖ అధికారులు గ్రామంలో విచారణ నిర్వహించారు.

జర్నలిస్టులందరూ సమానమే

విశాలాంధ్ర – పెందుర్తి: ఎమ్మెల్యే అన్నంరెడ్డి అదీప్ రాజ్‌కు జర్నలిస్టుల ందరూ సమానమేనని, ఎవరి పట్ల వ్యతిరేకత లేదని ఆయన సోదరుడు, పెందుర్తి నియోజకవర్గం వైసీపీ సమన్వయకర్త అన్నంరెడ్డి అజయ్‌రాజ్ అన్నారు. ఎమ్మెల్యే అధికారిక కార్యక్రమాలను కొందరికి మాత్రమే తెలియజేస్తు న్నారని, దీంతో తాము వృత్తిపరంగా ఇబ్బందులెదు ర్కొంటున్నామని పలువురు సీనియర్ జర్నలిస్టులు అజయ్ రాజ్‌ను కలిసి వివరించారు. దీనిపై స్పందించిన అజయ్ రాజ్ భవిష్యత్తులో అలా

జరగకుండా జాగ్రత్తలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. అంతకు ముందు జర్నలిస్టులు అజయ్ రాజ్ ను శాలువాతో సత్కరించి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో జర్నలిస్టులు కణితి అర్జున రావు, దమరసింగు కనకరాజు, శరగడం మెహన్ కృష్ణ, అన్వేషణ నాయుడు, శ్రీనివాసరాజు, బాదిరెడ్డి వెంకటరావు, బాలు, ఈశ్వరరావు తదితరులు ఉన్నారు.

వినియోగదారుల హక్కులను కాపాడుతాం

విశాలాంధ్ర – ముంచింగిపుట్టు: వినియోగదారుల హక్కులు కాపాడేందుకు కృషి చేస్తామని జిల్లా వినియోగదారుల సేవా సంఘం కమిటీ సభ్యులు సోనియా ప్రసన్నకుమార్ అన్నారు. గురువారం మండల కేంద్రంలో వినియోగదారుల సేవా సంఘం ఆధ్వర్యంలో మండల కమిటీ సభ్యులు జిల్లా విజిలెన్స్ కమిటీలో సభ్యులుగా ఎంపికైన ప్రసన్నకుమార్‌కు దుశ్శాలువ కప్పి ఘనంగా సత్కరించి అభినందించారు. జిల్లా విజిలెన్స్ కమిటీ నియామకం జరిగిందని, ఈ కమిటీలో అల్లూరి జిల్లాలో ఉన్న 22మండలాలకు సంబంధించి పాంగి వెంకటరమణ, జవ్వాది పరమేశ్వరి, సోనియా ప్రసన్న కుమార్‌లను ఎన్నుకున్నారన్నారు. ఈ కార్యక్రమంలో వినియోగదారుల మండల కమిటీ సభ్యులు ఎస్,సూర్య జ్యోతి, కాంతారు మోహన్,సొలగం గాసిరామ్ దొర, బి.పూర్ణ రావు,ఆర్. నాగభూషన్, వర్తకులు ఎల్.రమణ, కె.గుప్తా తదితరులు పాల్గొన్నారు.

పేదల సంక్షేమమే సీఎం జగన్ లక్ష్యం

విశాలాంధ్ర – యస్.రాయవరం: పేద ప్రజల సంక్షేమమే ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి లక్ష్యమని వైసీపీ సీనియర్ నాయకులు పోలిశెట్టి పెద ఈశ్వరరావు అన్నారు. గురువారం మండలంలో దార్లపూడి సచివాలయ పరిధిలో ఆంధ్రప్రదేశ్ జగనే ఎందుకు కావాలంటే మా నమ్మకం జగనన్న నువ్వే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ముందుగా అధికారులు గ్రామంలోని ప్రభుత్వ అమలు చేస్తున్న పథకాలను వివరించారు. ఏ సమస్య ఉన్న తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రామచంద్రమూర్తి, ఈఓపీఆర్డీ సత్యనారాయణ, ఎంపీటీసీ గుడాల దేవుడమ్మ తదితరులు పాల్గొన్నారు.

రక్తదాన శిబిరం ఏర్పాటు అభినందనీయం

విశాలాంధ్ర – జి.మాడుగుల: ఉగ్రవాదం, తీవ్ర వాదం నియంత్రణతో పాటు ప్రజారోగ్య పరిరక్షణలో సీఆర్పీఎఫ్ పోలీసులు అందిస్తున్న సేవలు అభినందనీ యమని అల్లూరి జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ అన్నారు. అల్లూరి జిల్లా కలెక్టరేట్‌లో రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో సీఆర్పీఎఫ్ 198 బెటాలియన్‌కి చెందిన కమాండెంట్ రాజేష్ పాండే ఆధ్వర్యంలో సిఆర్పిఎఫ్ పోలీసులు గురువారం నిర్వహించిన రక్తదాన కార్యక్రమానికి ఆయన విచ్చేసి ప్రారంభించారు. 50 మంది పోలీసులు రక్తదానం చేశారు. ఈ కార్య క్రమంలో డీఆర్వో పి.అంబేద్కర్, ఆంధ్రప్రదేశ్ రెవెన్యూ సర్వీసెస్ అధ్యక్షుడు బి.చిన్ని కృష్ణ, సిఆర్పిఎఫ్ 198వ బెటాలియన్ ఉప కమాండెంట్ నవల్ కిషోర్ చౌదరి, ఇన్‌స్పెక్టర్ రమేష్ కుమార్, జి.మాడుగుల ఎస్ఐ ఎ.శ్రీనివాసరావు, రెడ్‌క్రాస్ సభ్యులు డా.జి. రూపకళ, కె.సింహాచలం, వి.లోహితాస్, తదితరులు పాల్గొన్నారు.

అంబేద్కర్ విగ్రహావిష్కరణకు కార్యాచరణ

విశాలాంధ్ర – అనంతగిరి: మండలంలో కొండిబ పంచాయతీ సింగర్భ గ్రామంలో అరకు నియోజకవర్గం మాతృభూమి సేవా సంఘం అధ్యక్షులు దముకు గ్రామీణ వైద్యులు నగేష్ ఆధ్వర్యంలో యువత మోజెస్ పాస్టర్ అధ్యక్షతన అంబేద్కర్ విగ్రహం ఆవిష్కరణకు కార్యాచరణ చేశారు. పాస్టర్ మోజెస్ మాట్లాడుతూ సింగర్భ గ్రామానికి అంబేద్కర్ విగ్రహం కావాలని నగేష్‌కు తెలియజేసినట్టు తెలిపారు. నగేష్ మాట్లాడుతూ గిరిశిఖర ప్రాంతాలలో సామాజిక అభివృద్ధి కార్యక్రమాలు చేయడానికి కట్టుబడి ఉన్నామని అన్నారు. ఈ పర్యటనలో జాతీయ మానవ హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర కార్యదర్శి పాంగ్రకి సంతోష్ కుమార్, మోహనరావు, మధు, చిన్న, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

రామాలయం ధ్వజస్తంభం ప్రారంభం

విశాలాంధ్ర – పెదగంట్యాడ: రామాలయంలో ధ్వజస్తంభం ప్రారంభోత్సవం ఘనంగా జరిగింది. గాజువాక శాసన సభ్యులు తిప్పల నాగిరెడ్డి చేతులమీదుగా ధ్వజస్తంభాన్ని ప్రతిష్ఠించారు. దీనికి గాను తిరుమలరెడ్డి పూర్తి సహాయ సహ కారాలు అందించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే గురుమూర్తి రెడ్డి, గొందేశీ మహేశరెడ్డి, పులి రమణారెడ్డి, యేల్లేటి శ్రీనివాసరావు, గొందేశీ అప్పలరెడ్డి, గొందేశీ సత్యారావు, తిరుమల రెడ్డి, దూడ సింహచలం, పైడిరెడ్డి, పులి శ్రీనివాసరెడ్డి, పోతురాజు, పాల అప్పలరెడ్డి, డి.సోమనాదరెడ్డి, పిట్ట కుంచరావు, గురునాథ రెడ్డి, సుమన్ తదితరులు పాల్గొన్నారు.

గీతం బిజినెస్ స్కూల్ విద్యార్థుల జి-బజార్

విశాలాంధ్ర – మధురవాడ: ఎంబీఏ, బిబిఎమ్ తదితర కోర్సులు అభ్యసించే మేనేజ్‌మెంట్ విద్యా ర్థులలో వాణిజ్య నైపుణ్యాలను పెంచడానికి, చిన్న పాటి వ్యాపారాలలో మెలకువలను అర్థం చేసుకో వడానికి గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం స్కూల్ ఆఫ్ బిజినెస్ ఆధ్వర్యంలో గురువారం జి-బజార్ పేరిట ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారు. విద్యా ర్థులు స్వయంగా రూపొందించిన గృహ అలంకరణ వస్తు వులు, గ్రీటింగ్ కార్డులు, ఫొటోఫ్రేమ్‌లతో పాటు వివిధ ఫుడ్ స్టాల్స్‌ను జి-బజార్‌లో ఏర్పాటు చేశారు. గీతం ప్రోవైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ వై.గౌతమ్‌రావు జి-బజార్‌ను ప్రారంభించారు. కార్యక్రమంలో గీతం వెంచర్ డవలప్‌మెంట్ సెంటర్ చైర్‌పర్సన్ డాక్టర్ ఐ.బంగారురాజు, గీతం స్కూల్ ఆఫ్ బిజినెస్ పిజి కోర్సుల విభాగం డిప్యూటీ డైరెక్టర్ ప్రొఫెసర్ పి.మం జ్రశ్రీ సీనియర్ ఫ్యాకల్టీ సభ్యులు పాల్గొన్నారు.

ఆర్మీ జవాన్‌పై పోలీసుల తీరు బాధాకరం: డీఐజీ

విశాలాంధ్ర బ్యూరో – అనకాపల్లి: జిల్లాలోని పరవాడ పోలీస్ స్టేషన్ పరిధిలో ఆర్మీ జవాన్‌పై నలుగురు పోలీస్ కానిస్టేబుల్స్ వ్యవహరించిన తీరు బాధాకరమని డీఐజీ హరికృష్ణ అన్నారు. జిల్లా కేంద్రంలో గల పోలీసు అతిథి గృహంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పరవాడ సంతబయలులో ఆర్మీ ఉద్యోగి అలీముల్లాపై మంగళవారం పరవాడ పిఎస్ కానిస్టేబుళ్లు ముత్యాల నాయుడు, శోభ, హెడ్ కానిస్టేబుళ్లు దేవల్లు, రమేష్‌లు దాడి చేసిన ఘటనను ఆయన తీవ్రంగా ఖండించారు. ఈ తరహా ఘటనల్ని ఉపేక్షించమని ప్రకటిం చారు. పరవాడ సంతబయలు వద్ద ఆర్మీజవాన్ సయ్యద్ అలీమ్ ముల్లాపై దాడి చేసిన నలుగురు కానిస్టేబుళ్లపై సస్పెన్షన్ వేటు వేసామని అన్నారు. జవాను అలీ ముల్లాతో దిశ యాప్ డౌన్లోడ్ చేయించిన తర్వాత ఓటీపీని పోలీసులు నమోదు చేసుకోవడంపై తలెత్తిన వాగ్వాదంలో అతనిపై దాడి చేసి పోలీస్ స్టేషన్‌కు బలవంతంగా తీసుకు వెళ్లేందుకు పోలీసులు ప్రయత్నించారు. నలుగురు కానిస్టేబుళ్ల ఆటోలో ఎక్కించేందుకు ప్రయత్నిస్తున్న జవాను కేకలు వేయడాన్ని స్థానికులు వీడియోలో చిత్రీకరించారు. ఇదిసోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. పోలీసుల దాడిని స్థానికులు అడ్డుకుని నిలదీయడంతో అతడిని వదిలేశారు. ఈ ఘటనపై బాధితుడు మంగళవారం సాయంత్రం ఎస్పీకి ఫిర్యాదు చేశాడు. ఈ వ్యవహారంపై రాష్ట్ర ప్రభుత్వం విచారణ జరిపి నివేదిక ఇవ్వాలని ఆదేశించింది. దీంతో మంగళవారం రాత్రి బాధ్యుల్ని విఆర్‌ఓను పంపి విచారణ చేసినట్లు తెలిపారు. జవానుపై దాడి చేసిన కానిస్టేబుళ్లను విధుల నుంచి తప్పిస్తూ జిల్లా ఎస్పీ కేవీ.మురళీకృష్ణ బుధవారం రాత్రి ఉత్తర్వులు జారీ చేశారు. విలేకరుల సమావేశంలో ఎస్పీ పాల్గొన్నారు.

ఉక్కు నష్టాలకు కేంద్రమే బాధ్యత వహించాలి

విశాలాంధ్ర – కూర్మన్నపాలెం: ఉక్కు నష్టాలకు కేంద్రమే బాధ్యత వహించాలని ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ చైర్మన్ డి.ఆదినారాయణ అన్నారు. స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కూర్మన్న పాలెం కూడలిలో చేపడుతున్న రిలే దీక్షలు గురువారం 1001వ రోజుకు చేరుకున్నాయి. దీక్షా శిబిరాన్ని ఉద్దేశించి ఆదినారాయణ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం విశాఖ ఉక్కు కర్మాగారానికి సొంత గనులు కేటాయించక పోవడం వల్లే ఉత్పత్తి కుంటుపడి నష్టాల్లోకి వెళుతుందని అన్నారు. ఉక్కు కర్మాగారం ప్రభుత్వ రంగ సంస్థగా కొనసాగే వరకు పోరు ఆపేది లేదన్నారు. ఈ దీక్షా శిబిరంలో పోరాట కన్వీనర్ జె.అయోధ్య రామ్, నాయకులు జె.రామకృష్ణ, ఉద్యోగులు డి.దేముడు, జి.ఆనంద్, ఎం.కె.వి.రాజేశ్వరరావు, డి.రమేష్, వర్మ, టి.ఎం మోహన్ కుమార్, కె.ఆర్ కె రాజు, దాసరి శ్రీనివాస్, జీవీ రమణారావు, మహ్మద్, ఎన్.నర్సింగరావు తదితరులు పాల్గొన్నారు.

మహిళా మార్ట్‌ను సందర్శించిన ప్రిన్సిపల్ సెక్రటరీ

విశాలాంధ్ర – ఆనందపురం: మండలంలో నూతనంగా ఏర్పాటు చేసిన వైయస్సార్ చేయూత మహిళ మార్ట్‌ను స్పెషల్ చీఫ్ సెక్రటరీ బి.రాజేష్, ముఖ్యకార్య నిర్వహణ అధికారి ఇంతియాజ్ గురు వారం ఉదయం సందర్శించారు.

ఈ సందర్భంగా వారు మార్ట్‌లో ఉన్న వస్తువులపై ధరలు తనిఖీ చేసి నేరుగా కొనుగోలుదారులతో మాట్లాడారు. మహిళా సాధికార చేయూత మార్ట్‌ను అందరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. అనంతరం ప్రాంగణంలో మొక్క లను నాటారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ చీఫ్ సెక్రటరీ వీఆర్ ఎండ్ ఆర్ డిబి రాజేష్, సెర్ప్ ముఖ్య కార్య నిర్వహణాధికారి ఏఎం ఇంతియాజ్, శ్రీనిధి, ఎండి నాంచారయ్య, డీఆర్డీఏ వీడీ శోభారాణి ఎంపీడీవో అడపా లవరాజు, ఎల్వి పాలెం పంచాయతీ కార్యదర్శి అనురాధ, భీమిలి ఏరియా కోఆర్డినేటర్ కే.సత్యం నాయుడు, ఏపీఎం నాగభూషణం పాల్గొన్నారు.

పూర్తిస్థాయిలో పోలీస్ ఔట్ పోస్టు: ఈఓ

విశాలాంధ్ర – గోపాలపట్నం: ఉత్తరాంధ్ర ఆరాధ్య దైవం శ్రీ వరహాలక్ష్మీ నృసింహ స్వామి వారి కొండపైన ఏకాదశి పర్వదినం సందర్భంగా పోలీస్ విభాగం ఏర్పాటు చేసిన నూతన ట్రాఫిక్ ఔట్ పోస్ట్‌ను అప్పన్న ఆలయ ఈవో ఎస్.శ్రీనివాస్ మూర్తి, ధర్మకర్తల మండలి సభ్యులు గంట్ల శ్రీను బాబు, దినేష్ రాజు, ఎస్.శ్రీదేవి, ఎం.రాజేశ్వరి, ట్రాఫిక్ సిఐ అశోక్ కుమార్ ఇతర అధికారుల సంయుక్తంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఈవో శ్రీనివాస మూర్తి మాట్లాడుతూ ట్రాఫిక్ ఔట్ పోస్ట్ వల్ల సింహగిరిపై ట్రాఫిక్ క్రమబద్ధీకరణకు ఉపయోగపడు తుందన్నారు. ఇక త్వరలోనే పూర్తి స్థాయిలో పోలీస్ ఔట్ పోస్టు కూడా ఏర్పాటు చేసేందుకు ప్రయత్నాలు చేస్తున్నా మన్నారు. ఎం.రాజేశ్వరి, వర్తకులు, ఇఇ శ్రీనివాస రాజు, డిఈ హరి, సిరిపురపు కనకరాజు, సునీల్, పీఆర్వో నాయుడు తదితరులు పాల్గొన్నారు.

ఏపీ హేట్స్ జగన్ జనం స్వరం మొదలైంది

ఎక్స్ వేదికగా సీఎం జగన్‌కు గంటా 20 ప్రశ్నలతో లేఖ

విశాలాంధ్ర బ్యూరో – విశాఖపట్నం: నిన్నటి వరకు 'మా నమ్మకం నువ్వే జగన్' అని అన్న ప్రజలు ఇవాళ 'నిన్ను నమ్మం జగన్' అని అంటున్నారని తెదేపా ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు అన్నారు. ఈ రాష్ట్రానికి జగన్ ఎందుకు వద్దో చెప్పడానికి సవాలక్ష కారణాలు ఉన్నాయని పేర్కొన్నారు. ఈ మేరకు సీఎం జగన్‌కు ఎక్స్ వేదికగా 20 ప్రశ్నలతో కూడిన బహిరంగ లేఖ రాశారు. 'గడపగడపకూ వైకాపా అన్నారు. గడపగడపలో అవమానంతో వెనుదిరిగారని, ఇప్పుడు 'వై ఏపీ నీడ్స్ జగన్' అనే కొత్త పల్లవి అందుకున్నారన్నారు. ప్రజలు 'ఏపీ హేట్స్ జగన్' అనే స్వరం అందుకున్నారని, 'వద్దు వద్దు ఈ జగన్, మళ్లీ మాకొద్దు ఈ జగన్' అనే నినాదంతో ప్రజలు అసహనం వ్యక్తం చేస్తున్నారన్నారు.

రాష్ట్రాన్ని మీ మూర్ఖపు పాలనతో అధోగతిపాలు చేసి అగమ్య గోచరంలోకి నెట్టేసినందుకా ఈ రాష్ట్రానికి మీరు అవసరం అని ఘాటుగా మండిపడ్డారు. ఈ 20 ప్రశ్నలకు జగన్ రెడ్డి, మంత్రులు, సలహాదారులు మీలో ఎవరైనా సమాధానం చెప్పగలరా? అని ఎక్స్ వేదికగా గంటా శ్రీనివాసరావు ప్రశ్నించారు.

కాఫీ కల్లాలకు నగదు జమ చేయడంలో జాప్యమేల

విశాలాంధ్ర – చింతపల్లి: గిరి రైతులు నిర్మించుకున్న కాఫీ కల్లాలకు కాఫీ బోర్డు వారు నగదు జమ చేయడంలో జాప్యం చేయడానికి కారణం ఏమిటో అర్థం కాక గిరి రైతులు లబోదిబో మంటున్నారని సీపీఐ పార్టీకి చెందిన ఎర్ర బొమ్మల ఎంపీటీసీ సభ్యుడు సెగ్గే సత్తిబాబు అన్నారు. గురువారం ఆయన మాట్లాడుతూ గిరి రైతులను ఆర్థికంగా ఆదుకునే క్రమంలో భాగంగా కాఫీ రైతులకు సంబంధించి కాఫీ కల్లాలు (400 అడుగుల) నిర్మించుకున్న రైతులకు 22,500 రూపాయలు చెల్లిస్తామన్న కాఫీ బోర్డ్ యాజమాన్యం, గిరి రైతులు కల్లాలు నిర్మించుకొని నేటికీ మూడు నెలలు కావస్తున్న చెల్లించలేదన్నారు. కాఫీ బోర్డే కిలో 43 రూపాయలగా నిర్ణయించి కొనుగోలు చేయడం భావ్యం కాదన్నారు. కనీసం 50 రూపాయలు కూడా గిట్టకపోవడం బాధాకరమన్నారు. ఇప్పటికైనా సంబంధిత ఉన్నతాధికారులు స్పందించి కాఫీ పండ్లకు గిట్టుబాటు ధర కల్పించి గిరి రైతులను ఆదుకోవాలని ఆయన కోరారు.

గిరిజన విద్యార్థులు జాతీయ క్రీడల్లో రాణించాలి

విశాలాంధ్ర – అరకులోయ: గిరిజన విద్యార్థులు జాతీయ క్రీడల స్థాయికి ఎదగాలని రాష్ట్ర ఎస్టీ కమిషన్ అధ్యక్షులు డాక్టర్ డివిజి శంకర్రావు అన్నారు. కంట కంటబౌ సుగుడ ప్రభుత్వ గిరిజన సంక్షేమ బాలుర ఆశ్రమ పాఠశాలలో జరుగుతున్న అండర్ 14 విభాగం వాలీబాల్ క్రీడలను ఆయన గురువారం సందర్శించారు. పాఠశాలలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడలతో మంచి క్రమశిక్షణ అలవడుతుందని స్పష్టం చేశారు. ట్రైబల్ మ్యూజియం, కాఫీ మ్యూజియంలను, కొత్త బల్లుగుడ బాలికల ఆశ్రమ పాఠశాలను, కొత్తబల్లుగుడ గ్రామ సచివాలయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాల్యవివాహాలను నివారించాలని సూచించారు. అరకు ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి గిరిజనుల అభివృద్ధికి పెద్దపీట వేస్తున్నారని చెప్పారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంక్షేమ శాఖ ఉపసంచాలకులు ఐ.కొండలరావు, తహశీల్దార్ వేణుగోపాల్, ఎస్టీ కమిషన్ సభ్యురాలు రామలక్ష్మి, తడబారికి లిల్లీ సురేష్, జెడ్పీటీసీ శెట్టి రోషినీ, ఎంపీటీసీ దురియా ఆనందరావు, విశ్వ తదితరులు పాల్గొన్నారు.

ప్రమాదవశాత్తు వ్యక్తి మృతి

విశాలాంధ్ర – పాయకరావుపేట: పట్టణంలోని పటేల్ సామిల్లు వద్ద జరిగిన ప్రమా దంలో వ్యక్తి మృతి చెందాడు. తుని వీరవరపు పేటకు చెందిన బోడపాటి జగ్గులు (55) నక్కపల్లి మండలం నుంచి వేప దుంగలను ట్రాక్టర్‌లో వేసుకుని పాయకరావుపేటలో సామిల్లు వద్ద అన్లోడ్ చేస్తుండగా ప్రమాదవశాత్తు ట్రాక్టర్ ఇంజన్ మీద పడింది. ఈ ప్రమాదంలో ట్రాక్టర్ ఇంజన్‌కు, దుంగలకు మధ్య జగ్గులు ఇరుక్కుపోయి ఊపిరాడక అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుని కుమారుడు వెంకటరమణ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ రమేష్ తెలిపారు.

గొన్న సలహాదారు వెంకటరమేష్‌కు గౌరవ బిరుదు

విశాలాంధ్ర – పరవాడ: గొన్న విద్యా సంస్థల సలహాదారు పి.వెంకట రమేష్‌కు ఎడ్యుకేషన్ బెస్ట్ ఇన్ ద ఫీల్డ్ ఆఫ్ ఎడ్యుకేషన్ అనే బిరుదు లభించింది. టైమ్స్ గ్రూప్ ఆధ్వర్యంలో ఢిల్లీలో జరిగిన కార్యక్రమంలో సంస్థ ప్రతినిధుల నుంచి వెంకటరమేష్ గౌరవ పత్రాన్ని అందుకున్నట్లు విద్యా సంస్థ ప్రతినిధులు ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా గొన్న కళాశాల సెక్రటరీ గొన్న హేమచంద్‌నాయుడు వెంకటరమేష్‌కు అభినందనలు తెలిపారు. అభినందనలు తెలిపిన వారిలో కళాశాల ప్రిన్సిపల్ పిఎస్ఎన్ మూర్తి, పలు విభాగాధిపతులు ఉన్నారు.

కేజే.పురం శివాలయం వద్ద బోరు ఏర్పాటు

విశాలాంధ్ర – వి.మాడుగుల: మాడుగుల మండలంలో కేజే.పురం శివాలయం వద్ద ఉపముఖ్యమంత్రి బూడి ముత్యాలనాయుడు నిధులతో భక్తులకు తాగు నీరు నిమిత్తం బోరు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ జామి రమణబాబు, పీఏసీఎస్ అధ్యక్షులు కాళ్ల రాము, మాజీ సర్పంచ్ వెంటకోట అప్పారావు, మాజీ పీఏసీఎస్ అధ్యక్షులు కాళ్ల అప్పలనాయుడు, మళ్ల కన్నబాబు తదితరులు పాల్గొన్నారు.

నిధులు స్వాహా చేసిన వారిపై చర్యలు తీసుకోవాలి

విశాలాంధ్ర – గొలుగొండ: అనకాపల్లి జిల్లా పరిధిలో సత్యనారాయణ పురంలో డ్వాక్రా రుణం పేరుతో బినామీ సభ్యుల పేర్లతో రెండు కోట్ల రూపాయలు అక్రమాలకు పాల్పడి ప్రభుత్వ సొమ్ము స్వాహా చేసిన వారిపై తక్షణమే చర్యలు చేపట్టాలని ఆర్టీఐ రాష్ట్ర కార్యదర్శి జక్కు నరసింహమూర్తి డిమాండ్ చేశారు. సత్యనారాయణ పురంలో వీఓఏతో వెలుగు ఉద్యోగులు కుమ్మక్కై బినామీ గ్రూపులు 8 ఏర్పాటు చేసి బ్యాంకును మోసం చేసి రెండు కోట్ల రూపాయలు కాజేశారని అన్నారు. దీనిపై జిల్లా కలెక్టర్ విచారణకు ఆదేశించారని కానీ విచారణ చేపట్టినా చర్యలు మాత్రం కాన రాలేదన్నారు. డీఆర్‌డీఏలో ఇప్పటికే అనేక అక్రమాలు బయటపడ్డాయని అన్నారు. సొమ్మును తక్షణమే రికవరీ చేయాలని కోరారు.

ప్రజా రక్షణ భేరి పోస్టర్ ఆవిష్కరణ

విశాలాంధ్ర – భీమిలి: సీపీఎం ఆధ్వర్యంలో ఈ నెల 15వ తేదీన విజయవాడలో ప్రజా రక్షణ భేరి పేరిట తలపెట్టిన ప్రదర్శన, బహిరంగ సభ ను జయప్రదం చేయాలని కోరుతూ స్థానిక సీఐటీయూ కార్యాలయం వద్ద గురువారం వాల్ పోస్టర్‌ను విడుదల చేశారు. ఈ సందర్భంగా పార్టీ జోన్ అధ్యక్షులు ఆర్ఎస్ఎన్ మూర్తి మాట్లాడుతూ రాష్ట్రానికి ద్రోహం చేసిన మతోన్మాద బీజేపీని ఓడించాలన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఎం, సీఐటీయూ నాయకులు రవ్వ నరసింగరావు, నీలాతి రాము తదితరులు పాల్గొన్నారు.

బాణసంచా విక్రయాలకు లైసెన్స్ తప్పనిసరి

విశాలాంధ్ర – పద్మనాభం: లైసెన్స్‌లు లేకుండా బాణసంచా విక్రయాలు చేస్తే చర్యలు తప్పవని సీఐ సన్యాసి నాయుడు అన్నారు. చట్ట విరుద్ధంగా దీపావళికి మందు గుండు సామాగ్రి అమ్మినట్లయితే 112కి డయల్ చేసి తెలియజేయాలని కోరారు. ఇప్పటివరకు ఎవరు కూడా ఎటువంటి పర్మిషన్ తీసుకోలేదని, అన్ని నిబంధనలు కచ్చితంగా పాటించినట్లయితే పర్మిషన్ ఇస్తామని ఆయన అన్నారు.

ఏపీకి జగనన్న ఎందుకు కావాలి

విశాలాంధ్ర – అచ్యుతాపురం: ఏపీకి జగనన్న ఎందుకు కావాలి కార్యక్రమాన్ని ఎలమంచిలి నియోజకవర్గ ఎమ్మెల్యే యు.వి.రమణమూర్తి రాజు (కన్నబాబు) మండలంలోని పూడిమడక గ్రామంలో గురువారం లాంఛనంగా ప్రారంభించారు. ఎమ్మెల్యే చేతుల మీదుగా పార్టీ జెండాని ఎగురవేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ గత ప్రభుత్వాలకు, ప్రస్తుత జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వానికి ఉన్న తేడాలను ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

దీపావళికి దుకాణాలు సిద్ధం

విశాలాంధ్ర - విశాఖ కలెక్టరేట్: విశాఖ నగరంలో ప్రజలకు దీపావళి సామాగ్రి అందించేందుకు దుకాణాలు సిద్ధమయ్యాయి. బాణసంచా విక్రయించుకునేందుకు వివిధ ప్రాంతాల్లో జీవీఎంసీ ఫైర్ విభాగం అనుమతులు మంజూరు చేసింది. ప్రతి ఏటా కేటాయించినట్లే ఈసారి వివిధ ప్రాంతాల్లో దుకాణాలు ఏర్పాటు చేసుకునేందుకు అనుమతి మంజూరు చేశారు. 435 మంది వ్యాపారస్తులు దుకాణాలు ఏర్పాటుకు దరఖాస్తు చేసుకోగా 395 మందికి అనుమతిచ్చారు. ఆంధ్ర యూనివర్సిటీ ఇంజనీరింగ్ గ్రౌండ్, ఏఎస్ రాజా కాలేజీ గ్రౌండ్, శ్రీహరిపురం, గాజువాక, అనకాపల్లి ప్రాంతాల్లో బాణసంచా విక్రయానికి దుకాణాల ఏర్పాటుకు అనుమతి ఇచ్చినట్లు జీవీఎంసీ రీజనల్ ఫైర్ ఆఫీసర్ డి.నాగార్జున రెడ్డి వెల్లడించారు. ఈనెల 10 నుంచి 12వ తేదీ వరకు దుకాణాల్లో బాణాసంచా విక్రయించు కోవచ్చు అన్నారు. దుకాణానికి 500 రూపాయలు రుసుముగా వసూలు చేసినట్లు చెప్పారు. దుకాణాల వద్ద ఫైరింజన్లు, నీరు అందుబాటులో ఉంటాయన్నారు.

ఆడారిని గెలిపించుకుందాం

విశాలాంధ్ర-గోపాలపట్నం: గ్రేటర్ విశాఖ 92 వ వార్డు నూతనంగా నియమితులైన గోపాలపట్నం రైతు బజార్ శ్రీ గణపతి నరసింహ ఆటో సంక్షేమ సంఘం వారందరూ జీవీఎంసీ కోఆప్షన్ మెంబర్ బెహరా భాస్కరరావును మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా బెహరా భాస్కరరావును కమిటీ సభ్యులందరినీ అభినందించారు. అనంతరం కుమారి కళ్యాణ మండపంలో జీవీఎంసీ కోఆప్షన్ మెంబర్ బెహరా భాస్కరరావు ఆధ్వర్యంలో సమావేశం జరిగినది. రాబోయే ఎన్నికల్లో మనందరం మన అభ్యర్థి ఆడారి ఆనంద్ కుమార్‌ను అఖండ మెజారిటీతో గెలిపించుకుందామన్నారు. ఈ కార్యక్రమంలో 91వ వార్డు అధ్యక్షులు గునిశెట్టి శ్రీనివాసరావు, 92వ అధ్యక్షులు జి అప్పలస్వామి నాయుడు, కంపర సత్తిబాబు, కంపర కోటేశ్వరరావు, బల్ల రమణ తదితరులు పాల్గొన్నారు.

సూపర్ సిక్స్ పథకాలతో ప్రతీ ఒక్కరికి మేలు

విశాలాంధ్ర-రాంబిల్లి: సూపర్ సిక్స్ పథకాలతో ప్రతిఒక్కరికి మేలు జరుగుతుందని మండల టీడీపీ అధ్యక్షులు వసంతవాడ దిన్ బాబు అన్నారు. గురువారం బాబు ష్యూరిటీ భవిష్యత్ గ్యారంటీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా యలమంచిలి నియోజకవర్గ ఇన్చార్జ్ ప్రగడ నాగేశ్వరరావు పాల్గొని, పార్టీ నాయకులు కార్యకర్తలతో కలిసి ప్రతి ఇంటికి వెళ్లి చంద్రబాబు నాయుడు ప్రకటించిన మినీ మేనిఫెస్టోను, సూపర్ సిక్స్ కార్యక్రమాలను ప్రతి మహిళకు వివరించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు మాజీ సర్పంచ్ ప్రసాద్, పాల సంఘం అధ్యక్షులు సిగిరెడ్డి నాయుడు, క్లస్టర్ ఇంచార్జ్ ద్వారపురెడ్డి నానాజీ, చిన్నా త్రిమూర్తులు, భూషణం, తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

విశాఖ విమానాశ్రయం వ్యవధి పెంచాలి

విశాలాంధ్ర - విశాఖ కలెక్టరేట్: భాజపా రాజ్యసభ ఎంపీ జీవీఎల్ నరసింహారావు విశాఖపట్నం విమానాశ్రయం రన్‌వేని నవంబరు 15 నుంచి రాత్రికి మూసివేసే విషయమై తూర్పు నౌకాదళ కమాండ్-ఇన్-చీఫ్ వైస్ అడ్మిరల్ రాజేష్ పెంధార్కర్‌తో చర్చించారు. విశాఖపట్నం విమానాశ్రయం రన్‌వే మూసివేత వ్యవధిని తగ్గించాలని కోరుతూ ఎంపీ జీవీఎల్ ఇంతకు ముందే రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్, రక్షణ కార్యదర్శి గిరిధర్ అరమనేని కలిశారు. ఈఎన్‌సీ చీఫ్‌తో జరిగిన చర్చల సందర్భంగా, మరిన్ని విమానాల నిర్వహణకు వీలుగా రన్‌వేను రాత్రి 9 గంటల నుంచి ఉదయం 8 గంటల వరకు మూసివేసే సమయాన్ని తగ్గించాలని ఎంపీ జీవీఎల్ నరసింహారావు కోరారు. రోజువారీగా రన్‌వే యొక్క ఉపరితలం క్యూరింగ్ కోసం ప్రకటించిన మూసివేత గంటలు ఖచ్చితంగా అవసరమని ఈఎన్ సి చీఫ్ తెలియజేశారు.

భీమబోయినపాలెంలో భవిష్యత్తు గ్యారెంటీ

విశాలాంధ్ర - మాకవరపాలెం : గురువారం మాజీ మంత్రి టిడిపి పార్టీ పొలిట్ బ్యూరో సభ్యులు చింతకాయల అయ్యన్నపాత్రుడు ఆదేశాల మేరకు మాకవరపాలెం మండలం భీమ బోయిన పాలెం గ్రామంలో సర్పంచ్ నందకిషోర్ ఆధ్వర్యంలో భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు పాల్గొన్నారు.

వైసీపీ జెండా ఆవిష్కరణ

విశాలాంధ్ర - వై.రామవరం: వై.రామవరం సచివాలయం లో గురువారం ఎంపీపీ ఆనంద్‌రావు అధ్వర్యంలో వైసీపీ జెండా ఆవిష్కరించారు. ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలి కార్యక్రమంలో భాగంగా పలు గ్రామాల్లో ఇంటింటా ప్రభుత్వ పథకాలు గురించి ప్రచురించిన బుక్ లెట్‌లను పంపిణీ చేశారు. పార్టీ జెండాలు పట్టి, టోపీలు ధరించి ర్యాలీగా తిరిగారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ కర్రా వెంకటలక్ష్మి, వైస్ ఎంపీపీలు వలాల విస్సమ్మ, ముర్ల జోగిరెడ్డి, ఎంపీటీసీ సుబ్బలక్ష్మి, పార్టీ అధ్యక్షులు మామిడి అప్పారావు, సచివాలయం సిబ్బంది, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

పంట నష్టపోయిన రైతులను ఆదుకోవాలి

విశాలాంధ్ర - జికేవీధి: పంట నష్టపోయిన రైతులను ఆదుకోవాలని జనసేన పార్టీ నాయకులు డిమాండ్ చేశారు. గురువారం జీకేవీధి మండలం గుమ్మిరేవుల పంచాయతీ నేలజర్త గ్రామంలో జీకేవీధి, చింతపల్లి, జి.మాడుగుల మండల స్థాయి జనసేన నాయకులు పర్యటించారు. ఈ సందర్భంగా పంట నష్టపోయిన రైతులతో మాట్లాడారు. తక్షణమే పంట నష్టపోయిన రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. అలాగే రైతులకు పూర్తి స్థాయి రుణమాఫీ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జికేవీధి మండల అధ్యక్షులు కొయ్యం బాలు, కొయ్యం సిద్దు, కోటేశ్వరరావు, వనపల ఈశ్వర్, కూడా మధు, కిల్లో రాజన్, ఉల్లి, సీతారామ్ వంతల రాజరవు, శెట్టి స్వామి, జి.మాడుగుల మండలం ఉమ్మడి జిల్లా కార్యనిర్వాహక కమిటీ అధ్యక్షులు తంగుల రమేష్, కొర్ర భానుప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

కొండచిలువ హల్‌చల్

విశాలాంధ్ర - చీడికాడ: మండల కేంద్రంలోని 16 అడుగుల కింగ్ కోబ్రాను అధికారులు పట్టుకున్నారు, స్థానిక రామచంద్ర వీధిలో కింగ్ కోబ్రా హెరాల్ చల్ చేయడంతో కాలనీవాసులు భయాందోళనలకు గురయ్యారు. ఈ విష యాన్ని స్థానికులు అధికారులకు ఫిర్యాదు చేయడంతో అధికారులు వచ్చి పట్టుకున్నారు. దీంతో కాలనీవాసులు ఊపిరి పీల్చుకున్నారు.

క్రీడలతో మానసిక ఉల్లాసం

విశాలాంధ్ర - చింతూరు: స్థానిక జిల్లా పరిషత్ హై స్కూల్లో బాలల దినోత్సవం సందర్భంగా పాఠశాల స్థాయి క్రీడా పోటీలు మండల విద్యాశాఖ అధికారి జి వెంకటేశ్వర్లు గురువారం ప్రారంభించారు. పరుగు పోటీలు , వాలీబాల్, ఖోఖో, షటిల్ తదితర ఆటల పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హెడ్మాస్టర్ బాలకృష్ణ, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

21 కేజీల గంజాయి పట్టివేత

విశాలాంధ్ర - రావికమతం: ఏజెన్సీ ప్రాంతం నుంచి గంజాయి తరలిస్తున్న ఇద్దరు వ్యక్తులను అదుపులోకి తీసుకొని వారి వద్దనుంచి 21 కేజీల గంజాయిని స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసినట్లు కొత్తకోట సీఐ సయ్యద్ ఇలియాస్ మాహ్మద్ అన్నారు. ఏజెన్సీ ప్రాంతం నుంచి గంజాయి వస్తున్నట్లు సమాచారం అందడంతో కొత్తకోట యస్ఐ లక్ష్మణరావు సిబ్బందితో వెళ్ళి బస్టాప్ వద్ద తనిఖీలు చేస్తుండగా ఇద్దరు వ్యక్తులు గోనె సంచులు పట్టుకొని పారిపోతుండగా దాడి చేశామన్నారు. వీరు తమిళనాడు రాష్ట్రం కాంచిపురం జిల్లా చిన్నంపట్టి గ్రామానికి చెందిన విరోత్ దాస్, అల్లూరి జిల్లా సువ్వ గ్రామానికి చెందిన కిరణ్ రాజులను అరెస్ట్ చేసి కోర్టుకి తరలించామని సీఐ తెలిపారు.

ఉద్యోగాల భర్తీలో తీవ్ర అన్యాయం

విశాలాంధ్ర - జి.మాడుగుల: గిరిజన ప్రాంతాల్లో ఉద్యోగాల భర్తీల్లో రాష్ట్ర ప్రభుత్వం తీవ్ర అన్యాయం చేస్తుందని తెదేపా మండల అధ్యక్ష, కార్యదర్శులు కొండలరావు, కళ్యాణం అన్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇటీవల మహిళా శిశు సంక్షేమ శాఖలోని జిల్లా డివిజన్, మండల స్థాయిలో మొత్తం 24 పోస్టులకు ఇటీవలే నోటిఫికేషన్ విడుదల చేసిందన్నారు. ఇందులో ఎస్టీ కేటగిరీకి ఒక్క పోస్టు కేటాయించకపోవడం దుర్మార్గమన్నారు. గిరిజన ప్రాంతాల్లో గిరిజనులచే ప్రభుత్వ పోస్టులను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. భవిష్యత్తులో గిరిజనులకు తీవ్ర నష్టం వచ్చే ప్రమాదం ఉందన్నారు. గిరిజనులకు అన్యాయం చేస్తే ఊరుకోమని, గిరిజన ప్రాంతాల్లో అన్ని ప్రభుత్వ పోస్టుల్లో గిరిజనులతోనే భర్తీ చేయాలన్నారు. లేనియెడల ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు.

స్వచ్ఛ పరిశుభ్రత కిట్లు పంపిణీ

విశాలాంధ్ర - హుకుంపేట: మండల కేంద్రంలో స్థానిక మండల విద్యాశాఖ అధికారి కొదా ఈశ్వరరావు గురువారం స్వచ్ఛ పరిశుభ్రత కిట్ల (సానిటైజర్)ను ఉపాధ్యాయులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల పరిధిలో గల సుమారు 215 పాఠశాలలకు ఈ కిట్లను అందించామని ఒక్కొక్క ప్రైమరీ పాఠశాలకు అం దించిన కిట్ల విలువ 8 వేల నుండి పదివేల వరకు ఉంటుందని తెలిపారు. అలాగే హైస్కూల్ పరిధిలో పాఠశాలలకు 20 వేల నుంచి 25 వేల వరకు విలువ ఉంటుందని ఆయన చెప్పారు.

మృతదేహం లభ్యం

విశాలాంధ్ర - దేవీపట్నం : మండలంలోని గండి పోశమ్మ గుడి వద్ద గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం లభ్యమైంది. జనం అందరు చూస్తుండగానే గోదావరి నదిలోకి దిగి అదృశ్యమైన సంఘటనలోని వ్యక్తి మృతదేహం శుక్రవారం లభ్యమైందని దేవీపట్నం స్టేషన్ ఎస్సై కెవి నాగార్జున తెలిపారు. ఈ వ్యక్తి రాజముండ్రి కి చెందిన వాడిగా చెబుతూనే పూర్తి వివరాలు తెలియాల్సి ఉందన్నారు. మృతదేహాన్ని పోస్ట్ మార్టం నిమిత్తం రంప చోడవరం ప్రభుత్వ ఆసుపత్రికి తరలిస్తున్నామని తెలిపారు.

స్టీల్ నిర్వాసితులకు న్యాయం చేయాలి

విశాలాంధ్ర - పెదగంట్యాడ: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఉక్కు నిర్వాసితులకు న్యాయం చేయాలని మహాత్మా గాంధీ కూడలిలో నిర్వాసితుల సంఘం 1001 రోజులుగా ఉద్యమాలు, నిరా హార దీక్షలు చేపడుతుంటే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఏమి పట్టనట్టు ఉండడం అన్యాయ మని సంఘ నేతలు వాపోయారు. గురువారం పెదగంట్యాడ గాంధీ కూడలిలో ధర్నా కార్యక్రమం నిర్వహించారు. వెయ్యి రోజుల ఉద్యమంలో పాల్గొన్న కార్మికులకు, నిర్వశితులకు, రాజకీయ పార్టీల నాయకులకు ధన్యవాదములు తెలియ జేసారు. ఈ సందర్భంగా నిర్వాసిత నాయకులు పులి రమణా రెడ్డి, యేల్లేటి శ్రీనివాసరావులు మాట్లాడుతూ విశాఖ ఉక్కు ఉద్యమం నిర్వాసిత కాలనీలు పెద గంట్యాడ, గంగవరం, వడ్లపూడి, అగనంపుడి గ్రామాల నుండి తీవ్రతరం చేయాలన్నారు. ఉక్కు పోరాట కమిటీ నాయకులు ఉక్కు ఉద్యమాన్ని నిర్వాసిత గ్రామాల నుండి ఉధృతం చేయాలన్నారు. ఈ ధర్నా కార్యక్రమంలో మంత్రి గోపినారాయణ, సిమునిరి శ్రీను, కణీతి అప్పలరాజు, నమ్మి రమణ, అప్పారావు, మొల్లి రమణ తదితరులు పాల్గొన్నారు.

జీవాల పెంపకంలో మెలకువలపై అవగాహన

విశాలాంధ్ర - వి.మాడుగుల: మాడుగుల డాక్టర్ వైయస్సార్ అగ్రి ల్యాబ్ ఆవరణలో పాడేరు డివిజన్ పరిధిలోని ఎనిమిది మండలాల పశువైద్యాధికారులతో జాతీయ లైవ్ స్టాక్ మిషన్ ఆధ్వర్యంలో జీవాల పెంపకంలో శాస్త్రీయ యాజమాన్య మెలకువలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సుకు ముఖ్య అతిధిగా హాజరైన పాడేరు డివిజన్ ఉప సంచాలకులు డాక్టర్ సిహెచ్.నరసింహులు మాట్లాడుతూ జాతీయ లైవ్ స్టాక్ మిషన్ ఆధ్వర్యంలో 50 శాతం సబ్సిడిపై ఔత్సాహిక రైతులకు గొర్రెలు, మేకలు, కోళ్ల ఫారం నిర్వహించు కొనుటకు 20 లక్షల నుండి కోటి రూపాయలు వరకు మీ గ్రామానికి సంబంధించిన బ్యాంకు వారి సమ్మతితో రుణ సదుపాయం వినియోగించుకోవాలని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో సహాయ సంచాలకులు డాక్టర్ చిన్నంనాయుడు, డా. చిట్టినాయుడు, డాక్టర్ సింహాద్రప్పడు, డాక్టర్ రాంబాబు, పశు వైద్యాధికారులు పాల్గొన్నారు.

డిసెంబర్‌లో కోటి దీపోత్సవం

విశాలాంధ్ర - సింహాచలం: విరాట్ హిందు స్థాన్ ఆధ్వర్యంలో డిసెంబర్ 8, 9, 10 తేదీలలో జరగబోయే కార్తీకమాస కోటి దీపోత్సవ పూజా కార్యక్రమాల కరపత్రాన్ని శ్రీ వరాహ లక్ష్మి నృసింహ స్వామి వారి తొలి పావంచ ప్రాంగణంలో హిమాలయ సౌర్య పీఠాధిపతి శ్రీ ప్రభాకర్ యోగి విడుదల చేశారు. విశ్వశాంతికి సర్వజనులు శాంతి సుఖాలతో ఆనందంతో జీవించాలంటే సనాతన భారతీయ ధర్మం ఒక్కటే మార్గమన్నారు. 8వ తేదీ జ్ఞానాపురం శ్రీ ఎర్ని మంబ దేవాలయం నుండి భారీ ఎత్తున కళశాలతో ఊరేగింపుతో సింహాచల శ్రీ వరాహ లక్ష్మీనరసింహస్వామి తొలి పావంచ ప్రాంతంలో వెలిసి ఉన్నటువంటి స్వామివారికి భక్తుల స్వహస్తాల మీదుగా అభిషేకం గావించి అనంతరం కోటి దీపాలను వెలిగించనున్నట్టు తెలిపారు. ఈ కార్యక్ర మంలో నిర్వాహకులు పూడిపెద్ది శర్మ, మీసాల రవీంద్ర, నమ్మి రాజగోపాల్, బీసెట్టి నాగభూషణం, కాళ్ల జగన్మోహన్, ఆర్.జయరాజ్, బూరాడ సాయి రోజా, బూరాడ జ్యోతి, బొమ్మ కంటి రాధిక తదితరులు పాల్గొన్నారు.

శెట్టిపాలెంలో మా నమ్మకం నువ్వే జగనన్న

విశాలాంధ్ర - మాకవరపాలెం: మండలం శెట్టిపాలెం గ్రామంలో మా నమ్మకం నువ్వే జగనన్న కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎంపీపీ సత్యనారాయణ. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరంతరం ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం పని చేస్తుందని, అర్హత ఉన్న లబ్ధిదారునికి సంక్షేమ పథకాలు అందుతున్నాయని ఈ విషయంలో వైసీపీ ప్రభుత్వం నూటికి నూరుపాళ్ళు పేద ప్రజలకు మేలు చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జి ఎంపీడీవో సీతామాలక్ష్మి మండల వైయస్సార్ పార్టీ అధ్యక్షుడు వాసు వైయస్సార్ పార్టీ నాయకుడు భద్రాచలం చామంతి పురం సర్పంచ్ బొడ్డు గోవింద, చిటికెల రమణ భీమిరెడ్డి గోవింద బుచ్చిబాబు పంచాయితీ సిబ్బంది పాల్గొన్నారు.

జనసేన, టీడీపీల గెలుపు తథ్యం

విశాలాంధ్ర - రాంబిల్లి: యలమంచిలి నియోజకవర్గ జనసేన పార్టీ ప్రధాన కార్యాలయంలో జనసేన పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి, నియోజకవర్గ ఇన్చార్జ్ సుందరపు విజయ్ కుమార్ అధ్యక్షతన గురువారం నియోజకవర్గ సమన్వయ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ జనసేన, తెలుగుదేశం పార్టీల ఉమ్మడి కార్యాచరణలో భాగంగా రానున్న సార్వత్రిక ఎన్నికల్లో ప్రస్తుత అధికార పార్టీని ఎలా గద్దె దించాలి, అదే విధంగా తమ పార్టీలను ఎలా అధికారంలోకి తెచ్చుకోవాలనే విషయాలపై కమిటీ శ్రేణులకు దిశా నిర్దేశం చేశారు. అనంతరం వైసీపీకి చెందిన అచ్యుతాపురం మండలం ఎస్ ఈ జెడ్ కాలనీ నుంచి మాజీ వార్డు సభ్యులు రుత్తల కనకారావు, పంచాయతీ శివారు కోనాంపాలెం గ్రామం నుంచి పైల రమ్యారావులు జనసేన పార్టీలోకి చేరారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, జనసైనికులు పాల్గొన్నారు.

జగన్‌తోనే సంక్షేమ పథకాలు అమలు

విశాలాంధ్ర - ఆనందపురం: సంక్షేమం అభివృద్ధి ఒకే చోట ఉంటే రాష్ట్రం అభివృద్ధి పథంలో నడుస్తుందని రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి రాష్ట్ర అభివృద్ధి దిశగా రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారని భీమిలి శాసనసభ్యులు ముత్తంశెట్టి శ్రీనివాసరావు తెలిపారు. గురువారం ఆనందపురం మండలం పెద్దిపాలెం గ్రామ పంచాయతీలో ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ముఖ్య అతిథులుగా నియోజక వర్గం పరిశీలకులు పసు పులేటి బాలరాజు విచ్చే శారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఏ ప్రభుత్వము చేయలేని అభివృద్ధిని వైకాపా ప్రభుత్వం చేస్తుందని లబ్ధిదారులకు నేరుగా సంక్షే మాన్ని అభివృద్ధిని అందిస్తుందని మళ్లీ జగన్మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రి చేస్తే రాష్ట్రం ఇంకా అభివృద్ధి చెందుతుందని తెలిపారు.

ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఆదప లవరాజు, నియోజకవర్గ పరిశీలకులు పసుపులేటి బాలరాజు, పార్టీ ప్రెసి డెంట్ బంక సత్యం, జడ్పిటిసి కోరాడ వెంకటరావు, కాకర్లపూడి వరహాల రాజు, వర్కింగ్ ప్రెసిడెంట్ మజ్జి వెంకట్రావు, వైస్ ఎంపీపీ పాండ్రంకి శ్రీను, బొట్ట రామకృష్ణ, నియోజవర్గం యూత్ ప్రెసిడెంట్ ఇల్లాపు వెంకట జగన్, ఏఎంసీ చైర్మన్ సూర్యనారాయణ, వైస్ చైర్మన్ అప్పల నాయుడు, రౌతు శ్రీను, సర్పంచ్ బావిశెట్టి భార తమ్మ, మరుపల్లి చిన్నయ్య పాత్రుడు, కూరాకుల వెంకటేష్ తదితర నాయకులు పాల్గొన్నారు.

సాధికార సభకు భారీగా తరలి వెళ్ళిన పార్టీ శ్రేణులు

విశాలాంధ్ర - పరవాడ: అనకాపల్లిలో గురువారం మంత్రి గుడివాడ అమర్నాథ్ అధ్యక్షతన చేపెట్టిన సాధికార సభకు జీవీఎంసీ 85 వార్డు గొన్నువానిపాలెం నుండి గొన్న హేమచంద్ నాయుడు ఆధ్వర్యంలో భారీగా తరలి వెళ్లారు. సుమారు 100 బైకులతో యువకులు లంకెల పాలెం జంక్షన్ మీదుగా వెళ్లారు. లంకెలపాలెం వద్ద స్థానిక ఎమ్మెల్యే అదీప్ రాజ్ ఈ ర్యాలీలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా అదీప్ మాట్లాడుతూ ఇది బస్సుయాత్రగా మొదలై 2024 ఎన్నికల్లో విజయ యాత్రతో ముగుస్తుందని పేర్కొన్నారు. ముఖ్యంగా ఈ రాష్ట్రంలో యువత వైఎస్ఆర్సిపి వెంటే ఉన్నారనడానికి హేమ్ చంద్ నాయుడు వెనుక ఇంత మంది తరలి రావడమే నిదర్శనమని అన్నారు. అనంతరం ఈ ర్యాలీ హుషారుగా అనకాపల్లి వరకు సాగింది.

సీతారామ, సిద్ధివినాయక, సుబ్రహ్మణ్య స్వామి విగ్రహాలు ప్రతిష్ట

విశాలాంధ్ర - యస్. రాయవరం: మండలంలోని కొరుప్రోలు గ్రామంలో గత రెండు రోజులుగా పురోహితులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. గురువారం సీత రామచంద్ర మూర్తి స్వామి, సిద్ధివినాయక స్వామి, సుబ్రహ్మణ్య స్వామి విగ్రహాలు ప్రతిష్ట కార్యక్రమం నిర్వహించారు. స్వామి వారి కళ్యాణం నిర్వహించి భారీ సమారాధన ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో దేవులపల్లి సుబ్రహ్మణ్య శర్మ, సిద్దాని శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

మండలంలో కలెక్టర్ పర్యటన

విశాలాంధ్ర - మాకవరపాలెం: మాకవరపాలెం మండలం వజ్రగడలో కలెక్టర్ వతాన్ శెట్టి గురువారం పర్యటించారు. గ్రామంలో ప్రాథమిక, ఉన్నత పాఠశాలలను సందర్శించి విద్యార్థులకు నిత్యం అందుతున్న మధ్యాహ్నం భోజనం విద్యా బోధనపై ఆరా తీశారు. ఈ కార్యక్రమంలో డిఎంహెచ్ఓ హేమంత్, డీఈఓ వెంకట లక్ష్మమ్మ, తహసీల్దార్ ప్రసాదరావు, ఇంచార్జి ఎంపీడీఓ సీతామ హాలక్ష్మి, ఎంఈఓ మూర్తి, ఎలక్ట్రికల్ ఏఈ బాలకృష్ణ, ఆర్‌డబ్ల్యూ జేఈ శివారెడ్డి, ఎస్‌బిఎం ఎం ఆర్ సి ఆర్ శ్రీను అధికారులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

జనసేన నాయకుడు నర్సింగరావు ఉదారత

విశాలాంధ్ర - పరవాడ: పెదముసిడివాడ పంచాయతీకి చెందిన కుచ్చర్ల కృష్ణ మేనల్లుడు కార్తీక్ కొంతకాలంగా బ్రెయిన్ సంబంధింత అనారోగ్యంతో బాధ పడుతున్నాడు. అతని ఆర్థిక పరిస్థితి కూడా అంతంత మాత్రమే ఉండటంతో విషయాన్ని గమనించిన స్థానిక జనసేన నాయకుడు కరణం నర్సింగరావు తన వంతు సాయంగా రూ.10వేలు ఆర్థిక సాయం చేశారు. ఆ మొత్తాన్ని గురువారం బాధితుని కుటుంబానికి అంద జేశారు. ఆ కుటుంబానికి అండగా ఉంటామని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు బొండా అచ్చిబాబు, నాగరాజు పైడిరాజు, సతీష్, బి.ప్రసాద్, పైడ్రాజు, సంతోష్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

14 నుండి గ్రంథాలయ వారోత్సవాలు

విశాలాంధ్ర - చీడికాడ: మండల కేంద్రంలోని గ్రంథాలయంలో ఈనెల 14 నుండి 20 వరకు 56వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు నిర్వహిస్తున్నామని గ్రంథాలయాధికారిణి యంయస్‌యల్ జోగేశ్వరి అన్నారు. ఈ సంద ర్భంగా మండలంలో గల ప్రైమరీ హైస్కూల్ విద్యార్థిని వి ద్యార్థులకు వివిధా రకాల పోటీలు నిర్వహించి ముగింపు రో జున గెలుపొందిన వారికి బహుమతులు అందజేస్తా మన్నారు.

హుకుంపేట: ఈనెల 14 నుంచి 20 వరకు జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు నిర్వహిస్తున్నట్లు స్థానిక గ్రంథాలయ అధికారిణి వి.మానస తెలపారు. గురువారం ఆమె స్థానిక విలేకరులతో మాట్లాడుతూ ఈ వారోత్సవాలను పురస్కరించుకొని స్థానిక గ్రంథాలయ ఆవరణలో పుస్తకాల ప్రదర్శన, వ్యాసరచన, పాటల పోటీలతో విద్యార్థులకు వివి ధ రకాల ఆటల పోటీలను నిర్వహించి చివరి ముగింపు రోజు గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను ప్రదానం చేయనున్నట్లు ఆమె తెలిపారు. ఈ సమావేశంలో గ్రంధాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పాయకరావుపేట: ఈనెల 14వ తేదీ నుంచి ప్రారంభం కానున్న గ్రంథాలయ వారోత్సవాలకు సంబంధించి స్థానిక శాఖ గ్రంథాలయంలో కరపత్రాలు, గోడ పత్రికలు విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో తేజోమూర్తుల వెంకటేశ్వరరావు, ప్రసాద్, తాళ్ల రావు, వేగిరాజు, నాగరాజు, జాన్, శేషబాబు, గ్రంథాలయ అధికారి వామాల లక్ష్మణరావు తదితరులు పాల్గొన్నారు.

ఎస్సీ వర్గీకరణే లక్ష్యం

విశాలాంధ్ర - చోడవరం: రెల్లి, మాదిగ సోదరుల జీవిత లక్ష్యం ఎస్సీ ఏ.బి.సి.డి. వర్గీకరణ అని రాష్ట్ర రెల్లి హక్కుల పోరాట సమితి రాష్ట్ర నాయకుడు యర్రంశెట్టి వర ప్రసాద్ అన్నారు. అనకాపల్లి జిల్లా మాదిగ ఉద్యోగుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మూర్తా శ్రీనివాసరావు అధ్యక్షతన గురువారం జరిగిన సమావేశంలో వర ప్రసాద్ మాట్లాడుతూ ఎస్సీలో 59 ఉప కులాలు ఉన్నాయని, రెల్లి, మాదిగ, మిగతా ఉపకలాలు అభివృద్ధి చెందక దూరంగా ఉన్నాయన్నారు. ఒక్క వర్గం మాత్రమే రిజర్వేషన్ వల్ల బాగుపడుతుంది అని తెలిపారు. ఈ నెల 11న చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో చోడవరం సూపర్ సర్పంచ్ బండి శ్రీను, మాజీ ఎంపీటీసీ పొట్నూరి అప్పలరాజు, పెల్లి సంఘం నాయకులు పొట్నూరి వెంకట అప్పారావు, ఎమ్మార్పీస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

వృథా వాహనాలు ... ఖర్చులు పూజ్యం ...

విశాలాంధ్ర - చోడవరం: చోడవరం మేజర్ పంచాయతీలో తిరగని వాహనాల పేరిట వృథా ఖర్చులతో అవినీతి అక్రమాలు పెచ్చుమీరుతున్నాయని కమ్యూనిస్ట్, ప్రజా సంఘాలు ఆరోపిస్తున్నాయి. అధికార పార్టీ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ సోదరుడు పేరిట వున్న మంచి నీటి సరఫరా టాంక్, చెత్త తరలించే వాహనాలు పంచాయతీ కార్యాలయంలో మూలకు చేరి ఉన్నాయి. మూలకు చేరిన వాహనాలకు నెలకు అద్దె, ఆయిల్ రూపంలో వేలాది రూపాయలు ఖర్చు చూపిస్తూ అధికారులు అవినీతి తిమింగలాలుగా మారారని సి.పి.ఐ. జిల్లా సమితి సభ్యుడు రెడ్డిపల్లి అప్పలరాజు ఆరోపిస్తున్నారు. మేజర్ పంచాయతీ లో అక్రమాలపై జిల్లా కలెక్టర్‌కు నివేదించామని తెలిపారు. దీనిపై జిల్లా ఉన్నతాధికారులు తక్షణమే స్పందించి, అవినీతి అక్రమాలపై విచారణ జరిపి, దోషుల నుండి పంచాయతీ సొమ్ము రికవరీ చేయాలని డిమాండ్ చేశారు.

ఆలోచనాత్మకమైన బాదం బహుమతులు భాగం కావాలి

విశాలాంధ్ర- విశాఖ సిటీ: దీపావళి సమీపిస్తున్న వేళ, ఇస్తున్న బహుమతి లో పోషకాలు కలిగిన బాదములను జోడించాలని ప్రముఖ న్యూట్రిషన్ వెల్నెస్ కన్సల్టెంట్ షీలా కృష్ణస్వామి కోరారు. గురువారం జరిగిన అవగాహన సదస్సులో మాట్లాడుతూ ఆలోచనాత్మకంగా ఎంచుకున్న బహుమతులు బంధాలను బలోపేతం చేస్తాయిని బాదములు ఎంపిక చేసుకోవాలని సూచించారు. పోషకాలు అధికంగా కలిగిన సంరక్షణ చిహ్నం బాదంపప్పులు ఆరోగ్యం చైతన్యానికి చిహ్నం అన్నారు.

ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలకు వివరించాలి

విశాలాంధ్ర - మల్కాపురం: పారిశ్రామిక ప్రాంతం పరిధి 61వ వార్డులో బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారంటీ కార్యక్రమంలో భాగంగా మాజీ ముఖ్యమంత్రివర్యులు జాతీయ అధ్యక్షులు చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు గురువారం స్థానిక టిడిపి నాయకుల ఆధ్వర్యంలో పశ్చిమ నియోజకవర్గం ఎమ్మెల్యే గణబాబు ఆదేశాల మేరకు సమావేశం నిర్వహించారు. ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలకు వివరించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మహిళా అధ్యక్షురాలు సర్వసిద్ధి శ్రీలక్ష్మీ, స్థానిక నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర
→ విశాఖపట్నం
→ అనకాపల్లి
→ అల్లూరి సీతారామరాజు

సీఎం జగన్ హయాంలోనే అభివృద్ధి

విశాలాంధ్ర - హుకుంపేట: ముఖ్యమంత్రి సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి పాలనలోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యపడుతుందని, ఎన్నికలకు ముందు ఇచ్చిన మాట ప్రకారం అర్హులైన ప్రతీ ఒక్కరికి సంక్షేమ పథకాలు ప్రభుత్వం అందిస్తుందని ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ అన్నారు. మండల కేంద్రంలో ఆయన గురువారం పర్యటించారు. ఈ నేపథ్యంలో రాష్ట్రానికి జగనే ఎందుకు కావాలి అనే కార్యక్రమంలో భాగంగా స్థానిక సచివలయ కేంద్రంలో సంక్షేమ పథకాల డిజిటల్ డిస్ప్లే బోర్డ్ ఆవిష్కరించి, మాన నమ్మకం నువ్వే జగన్ అను పుస్తకాల కిట్లు పంపిణీ చేశారు. అనంతరం నాలుగు రోడ్ల కూడలి వద్ద వైఎస్ఆర్ విగ్రహానికి పూలమాలలతో పార్టీ జెండాను ఆవిష్కరించారు. హుకుంపేట పంచాయితీలోనే రూ.11 కోట్ల 45 లక్షల 70 వేల 292 సంక్షేమ పథకాల నిమిత్తం ప్రభుత్వం వెచ్చించిందని అన్నారు. ప్రజలకు ఇలాంటి పథకాలు అందించడం దేశంలో ఏ ప్రభుత్వం చేయలేదని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో జేడ్పీటీసీ సభ్యుడు రేగం మత్య లింగం, ఎంపిడీవో వెంకటరావు, జిల్లా కల్చరల్ విభాగం అధ్యాక్షుడు జి.దిలిఫ్ కుమార్, జేసీయస్ మండల ఇన్చార్జి కే.రామకృష్ణ, కోట్నాపల్లి సర్పంచ్ కాకరి బోంజు బాబు తదితరులు పాల్గొన్నారు.

సచివాలయ వ్యవస్థను సద్వినియోగం చేసుకోండి

విశాలాంధ్ర - చింతపల్లి: వైకాపా అధినేత, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన సచివాలయ వ్యవస్థను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆ పార్టీ అల్లూరి జిల్లా అధ్యక్షురాలు, పాడేరు శాసనసభ్యురాలు కొట్టగుల్లి భాగ్యలక్ష్మి అన్నారు. కుడుము సారి పంచాయితీ సర్పంచ్ బోండా కాంతమ్మ, వార్డు సభ్యుడు బోండా సింహాచలం ల ఆధ్వర్యంలో ఆ పంచాయతీలోని మెరెకలు, వంతలదుర్గం, సంపంగిపుట్టు, భీమనపల్లి గొర్రెల మెట్ట, వందనపల్లి, కిలుములు గ్రామాలలో గురువారం నిర్వహించిన గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఆమెకు ఆయా గ్రామాల ప్రజలు జననీరాజనం పలికారు. ఈ సందర్భంగా ఆమె ప్రతి గడపకు వెళ్లి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు అందుతున్న తీరును లబ్ధిదారులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం గొర్రెలమెట్ట గ్రామంలో ఏర్పాటుచేసిన బహిరంగ సభలో పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా పంచాయతీ వార్డు సభ్యులు బోండా కాంతమ్మ, సింహాచలంలు పంచాయతీలోని సమస్యలను ఆమె దృష్టికి తీసుకువచ్చారు. తురుబొంగుల నుండి గొప్పుగుడసలు, వందనపల్లి నుండి బొడ్డపుట్టు, మంగబంధ కూడలి నుండి మెరికలు గ్రామం వరకు రహదారి సౌకర్యం కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కోరాబు అనూష దేవి, జడ్పిటిసి పోతురాజు బాలయ్య, ట్రై కార్ డైరెక్టర్ సుర్ల లోవరాజు, ఎంపీడీవో ఆశాజ్యోతి, వైకాపా మండల అధ్యక్షుడు మోరి రవి, మండల కన్వీనర్ గుణ బాబు, వైస్ ఎంపీపీ సాగిన వెంగళరావు, తమ్మంగుల సర్పంచ్ సలిమితి లక్ష్మయ్య, లోతుగెడ్డ సచివాలయ కన్వీనర్ సాగిన శ్రీరాములు, ఎంపీటీసీ ధార లక్ష్మి, లువ్వా సింగీ ఎంపీటీసీ సన్యాసి దొర, వైకాపా నాయకులు బెన్నిబాబు, పసుపులేటి యోసేపు, సుబ్బారావు, అప్పన్న గణేష్ తదితరులు పాల్గొన్నారు.

వైసీపీది దోపిడీ దొంగల యాత్ర

విశాలాంధ్ర బ్యూరో - అనకాపల్లి: వైకాపా మంత్రుల బస్సు యాత్రను ఇసుక, గ్రావెల్, భూములు దోచే గజ దొంగల యాత్రగా ప్రజలందరు భయపడుతున్నారని మాజీ శాసనసభ్యులు నియోజకవర్గ టీడీపీ ఇంఛార్జి పీలా గోవింద సత్యనారాయణ ఆరోపించారు. స్థానిక పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కాపు సామాజిక వర్గానికి తీరని ద్రోహం చేసిన మంత్రి గుడివాడ అమర్నాథ్ సామాజిక వర్గం కోసం మాట్లాడడం హాస్యాస్పదంగా ఉందని అన్నారు.మంత్రి గుడివాడ అమర్నాథ్ కు చిత్తశుద్ధి ఉంటే తుమ్మపాల షుగర్ ఫ్యాక్టరీ,కాపు భవనం కోసం మాట్లాడాలని డిమాండ్ చేశారు.దళిత డ్రైవర్ హత్యచేసి,దళిత డాక్టర్ ను మానసికంగా చంపినందుకా వైకాపా సామాజిక యాత్రలు చేస్తున్నారని ప్రశ్నించారు. బీసీ కార్పరేషన్లను నిర్వీర్యం, బీసీ కార్పరేషన్లకు నిధులు ఇవ్వకపోవడమే వైకాపా సామజిక భద్రతా యాత్రలు చేస్తుందా అని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు మాధంశెట్టి నీలబాబు, మళ్ళ సురేంద్ర, కాయల మురళి, సబ్బవరపు గణేష్, పోలారపు త్రినాధ్, తలారి కాశీ నాయుడు, ఆళ్ళ రామచంద్రా రావు, షేక్ బాబర్, ఓమ్మి సత్యనారాయణ, సూరి సతీశ్ కుమార్, దాడి జగన్, పిట్లా రాజు, ఆకుల నానాజీ, పైలా గోపీ,గూడాల సత్యనారాయణ, గైపూరీ త్రినాథ్, షేక్ ఖాదర్,కార్తీక్, వానపల్లి కోటేశ్వర రావు, మెడిశెట్టి నూకరాజు, శ్రీనివాసరావు, పూడి త్రినాథ రావు, రాజమండ్రి నారాయణ రావు, మళ్ల సూరిబాబు,యండకుర్తి అప్పల రాజు, తదితరులు పాల్గొన్నారు.

కచ్చితమైన ఓటర్ల జాబితా రూపొందించాలి

విశాలాంధ్ర - విశాఖ కలెక్టరేట్: జిల్లాలో తప్పులు లేని స్వచ్ఛమైన ఓటర్ జాబితా రూపొందించడం లక్ష్యం కావాలని, ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియలో భాగంగా డూప్లికేట్ ఓట్లను తొలగించే క్రమంలో జాగ్రత్త వహించాలని ఒకటికి రెండు సార్లు పరిశీలించుకోవాలని జాయింట్ కలెక్టర్ కె.ఎస్. విశ్వనాథన్ సూచించారు. ఒకే డోర్ నెంబర్లో అధిక ఓట్లు ఉన్నా.. ఒకరి పేరు మీద రెండు ఓట్లు ఉన్నా బీఎల్వోలు స్వయంగా ఆయా ఇళ్లకు వెళ్లి పరిశీలించాలని చెప్పారు. అన్ని వివరాలు సరిపోయాయి అనుకున్నాకే ఓట్లను తొలగించాలన్నారు. డూప్లికేట్ ఓట్ల తొలగింపులో సంబంధిత ఓటరు నుంచి సమ్మతి తీసుకోవాలని స్పష్టం చేశారు. చిరునామా మారినా లేదా వలస వెళ్లిపోయినా వారి వివరాలను కచ్చితంగా తెలుసుకోవాలని అనంతరం తదుపరి చర్యలు తీసుకోవాలని జేసీ సూచించారు. బీఎల్వోలు ఓటు సవరణలు ఈఆర్వో 2.0 ద్వారా ఆన్లైన్ లో తప్పక అప్లోడ్ చేయాలన్నారు. గురువారం ఉదయం భీమిలి, విశాఖ తూర్పు అసెంబ్లీ నియోజకవర్గ ఓటర్ల ముసాయిదా జాబితా పై రెండు అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలోని ఈఆర్వోలు, ఏఈఆర్వోలు, బీఎల్వోలు, సూపర్ వైజర్లతో రుషికొండ ఏ 1 గ్రాండ్ లో అవగాహన సమావేశం నిర్వహించారు. సమావేశంలో డీఆర్వో కె. మోహన్ కుమార్, భీమిలి ఆర్డీవో భాస్కర్ రెడ్డి , ప్రత్యేక ఉప తహసీల్దార్ రామ్మోహనరావు , తహశీల్దార్లు, బీఎల్వోలు, సూపర్ వైజర్లు, ఎన్నికల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఏయూతో అమెరికా విశ్వవిద్యాలయాలు కలసి పనిచేయాలి

విశాలాంధ్ర - విశాఖ సిటీ: ఏయూతో అమెరికా విశ్వవిద్యాలయాలకు కలసి పనిచేయాలని అమెరికాలోని ఇండియానా రాష్ట్రం కార్మెల్ సిటీ మేయర్ జేమ్స్ బ్రైనార్డ్ అన్నారు. గురువారం ఆయన ఆంధ్ర విశ్వవిద్యాలయాన్ని సందర్శించి, ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డితో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా మేయర్ జేమ్స్ మాట్లాడుతూ ఏయూ అధికారులు చేస్తున్న ప్రగతి, అభివృద్ధి దిశగా వారి ఆలోచనలు ఎంతో ప్రభావవంతంగా ఉన్నాయన్నారు. తమ నగరంలో విద్యకు అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్నామని, ఫార్మ రంగం, వైద్య కళాశాలలు, మెరుగైన వైద్య సదుపాయాలు తమ నగరంలో ఉన్నాయన్నారు. తమ నగరం అభివృద్ధి చెందిన విధానం, జనాభా పెరుగుదలకు అనుగుణంగా వసతులను కల్పిస్తున్నామన్నారు. ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి మాట్లాడుతూ అమెరికా విశ్వవిద్యాలయాలు ఏయూలో నెలకొల్పిన బలమైన స్టార్టప్ వ్యవస్థ, ఇంక్యుబేషన్ కేంద్రంతో కలసి పనిచేయాలని ఆహ్వానించారు. కార్యక్రమంలో రెక్టార్ ఆచార్య కె.సమత, రిజిస్ట్రార్ ఆచార్య ఎం.జేమ్స్ స్టీఫెన్, ఓఎస్డి ఆచార్య వి.కృష్ణమోహన్, జీవీఎంసీ అడిషనల్ కమీషనర్ డాక్టర్ వి.సన్యాసి రావు, యుఎన్డిపి కోఆర్డినేటర్ ఎన్.ఎస్ రాజమణి, ఏయూ కళాశాలల ప్రిన్సిపాల్స్, జీవీఎంసీ అధికారులు పాల్గొన్నారు.

గ్రేట్ థాట్స్ చారిటబుల్ ట్రస్టు సేవలు వెలకట్టలేనివి

విశాలాంధ్ర - పెందుర్తి: గ్రేట్ థాట్స్ చారిటబుల్ ట్రస్టు సేవలు వెలకట్టలేనివని జీవిఎంసీ 95 వార్డు కార్పొరేటర్ ముమ్మన దేముడు అన్నారు. చీమలాపల్లి గ్రామంలో ట్రస్ట్ రెండో వార్షికోత్సవం సందర్భంగా ట్రస్టు ఆర్గనైజర్ తనకాల లీలాగంగాధర్ ఆహ్వానం మేరకు ముఖ్యఅతిథిగా హాజరైన ముమ్మన మాట్లాడుతూ అతి కొద్ది రోజుల్లోనే ఈ గ్రేట్ థాట్స్ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా ఆకలితో అలమటిస్తున్న పేదలకు, అనాథాశ్రమాలలో ఉన్న బాల, బాలికలకు, వృద్ధులకు సుమారుగా 4000 మందికి ఆకలి తీర్చారని పేర్కొన్నారు. దీర్ఘకాలిక వ్యాధులతో ఉన్న వాళ్ళకి మందులు కొనుక్కోవడానికి డబ్బులు లేక ఇబ్బందులు పడుతున్న వారికి ప్రతి నెల ట్రస్టు ద్వారా సాయం చేస్తున్నారన్నారు. కార్యక్రమంలో మార్కెటింగ్ డైరెక్టర్ అయిత ఎర్రయ్య, దువ్వి అప్పారావు, సోషల్ మీడియా కన్వీనర్ కంచిబోయిన సంతోష్, అయిత అప్పలరాజు, బొట్ట గోవింద్, బొట్ట రాము, రెడ్నం కుమార్, బొడ్డు దేముడుబాబు, బొట్ట రాజేష్ కుమార్, ట్రష్టు సభ్యులు పాల్గొన్నారు.

పీఎం ఉజ్వల యోజన సద్వినియోగం చేసుకోవాలి

విశాలాంధ్ర బ్యూరో- పాడేరు: ప్రధానమంత్రి ఉజ్వల యోజన పథకం క్రింద కేంద్ర ప్రభుత్వం దేశంలో 75 లక్షల గ్యాస్ కనెక్షన్లు ఉచితముగా ఇస్తున్నందున ఈ పథకాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ కోరారు. ఈ మేరకు అల్లూరి సీతారామరాజు జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ ఆయిల్ కంపెనీలతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి జిల్లాలో గ్యాస్ కనెక్షన్ లేని వారికి ఉజ్వల పథకం కింద గ్యాస్ కనెక్షన్ జారీ చేయుటకు తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. రైస్ కార్డు (రేషన్ కార్డు , కుటుంబంలో అందరూ 18 సంవత్సరాలు దాటిన వారి ఆధార్ కార్డు కాపీ బ్యాంకు పాస్ పుస్తకము జిరాక్స్ కాపీ ఉండాలన్నారు.

పథకాలు కొనసాగాలంటే జగనే ముఖ్యమంత్రి కావాలి

- జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ చిక్కాల రామారావు

విశాలాంధ్ర - పాయకరావుపేట: రాష్ట్రంలో అమలు జరుగుతున్న సంక్షేమ పథకాలు తిరిగి కొనసాగాలంటే వైయస్ జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి కావడంతోనే సాధ్యమవుతుందని జిల్లా వ్యవసాయ సలహా మండల చైర్మన్, వైసీపీ పాయకరావుపేట మండల అధ్యక్షులు చిక్కాల రామారావు అన్నారు. మండలంలోని పాల్మాన్ పేట గ్రామంలో ఆంధ్రప్రదేశ్‌కి జగనే ఎందుకు కావాలి అనే కార్యక్రమం నిర్వహించారు. పాల్మాన్ పేట పంచాయతీలో రూ. 24 కోట్లతో చేసిన అభివృద్ధి పనులు సంబంధించి ఫ్లెక్సీ ని ఆవిష్కరించారు. పార్టీ జెండాను ఎగరవేశారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో చిక్కాల రామారావు మాట్లాడుతూ పాదయాత్రలో ప్రజల సమస్యలు తెలుసుకుని వాటి పరిష్కార దిశగా పథకాలు రూపొందించారని తెలిపారు. పాదయాత్రలో ఇచ్చిన హామీలు 100% అమలు చేసిన ఘనత ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి దక్కిందని తెలిపారు. దళారులు లేకుండా పథకాలు నేరుగా లబ్ధిదారుల బ్యాంక్ ఖాతాలో జమ చేశారని తెలిపారు. రాష్ట్రంలో అమలు జరుగుతున్న పథకాలు దేశంలో ఏ రాష్ట్రంలో కూడా అమలు జరగటం లేదని అన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి లంక సూర్యనారాయణ, ఇసరపు తాతారావు, జగతా శ్రీను, చోడిపిల్లి శ్రీనివాసరావు, కోడా కోటేశ్వరరావు, దేవవరపు వెంకటేశ్వరరావు, పల్యాల లచ్చబాబు, దేవవరపు రాజేష్ ఖన్నా, అశోక్ చక్రవర్తి, గెద్దమూరి శ్రీనివాసరావు, యజ్జల సత్యనారాయణ, పలువురు సర్పంచులు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

కాఫీ తోటలు కోల్పోతున్న రైతులను ఆదుకోవాలి

విశాలాంధ్ర - జికెవీధి: ఎన్‌హెచ్ 5 16వ జాతీయ రహదారి నిర్మాణం కారణంగా రోడ్డుకు ఇరువైపులా కాఫీ తోటలు కోల్పోతున్న రైతులను ఆదుకోవాలని జికెవీధి మండల డిప్యూటీ తహశీల్దార్ కుమారస్వామికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హైవే రోడ్డు కారణంగా అటవీ భూమి పరిధిలో ఉన్న కాఫీ తోటలకు గాను ఆర్ఓఎఫ్ పట్టాదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నా రన్నారు. ఈ కార్యక్రమంలో పెదవలస గ్రామ పంచాయతీ సర్పంచ్ కృష్ణవంశీ, వైస్ ఎంపిపి సప్పగెడ్డ ఆనంద్, ఉప సర్పంచ్ కుమారి, మండల కోకన్వీనర్ రమేష్, 12వ వార్డు మెంబర్ గుంట త్రినాధ్ తదితరులు పాల్గొన్నారు.

ఏపీకి జగనే ఎందుకు కావాలి

విశాలాంధ్ర - పద్మనాభం: పద్మనాభం మండలం అనంతవరం గ్రామంలో గురువారం సాయంత్రం మళ్లీ జగన్ ఎందుకు కావాలంటే అనే కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిథిగా స్థానిక ఎమ్మెల్యే అవంతి శ్రీనివాసరావు పాల్గొన్నారు. సభను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి సీఎం అయినాక గర్భస్థ శిశువు నుండి పండు ముసలి వరకు అందరికీ ఉపయోగకరమైన అనేక రకమైన సంక్షేమ పథకాలను నేరుగా లబ్ధిదారుడు వరకే సచివాలయం వ్యవస్థ మరియు వాలంటరీ వ్యవస్థ ద్వారా ఎటువంటి అవినీతికి త్రోవ లేకుండా నేరుగా లబ్ధిదారునికి ఖాతాలోకి చేరేటట్టు చేశారని ఆయన అన్నారు. నాడు నేడు కార్యక్రమం ద్వారా ప్రభుత్వ స్కూలు రూపురేఖలే మార్చారని త్వరలో సిబిఎస్ సిలబస్ కూడా విద్య బోధనలో జరుగుతాయని, ఆసుపత్రిలో ఆధునికరణ జరిగిందని 17 మెడికల్ కాలేజీలు ఏర్పాటు చేశారని దేశంలో ఏ ముఖ్యమంత్రి కూడా ఇన్ని సంక్షేమ పథకాలు అమలు చేయలేదని రైతులకు రైతు భరోసా, నేత అన్నలకు నేతన్న నేస్తం, మత్స్యకారి నేస్తం, చేయూత ,ఆసరా , తదితర సంక్షేమ పథకాలను ఇవేగాక యువతకి ఎన్నో ఉద్యోగ ఉపాధి అవకాశాలను ఏర్పాటు చేశారని, పథకాలన్నీ లబ్ధిదారులకు అందుతున్నాయో లేదో తెలుసుకొనుటకు ప్రతి ఎమ్మెల్యే ప్రతి గడప గడపకు వెళ్లి పథకాలన్నీ పూర్తిగా అందాయా ఇంకా ఏవైనా సమస్యలు ఉంటే పరిష్కరించమని ప్రతి ఎమ్మెల్యే గడపగడపకు వెళ్లడం దేశ చరిత్రలోనే మొదటిదని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఇతర ప్రజా ప్రతినిధులు కూడా మాట్లాడినారు. ఈ యొక్క కార్యక్రమానికి పి బాలరాజు, ఎంపీపీ కే రాంబాబు, వైసిపి మండల అధ్యక్షుడు, కోరాడ లక్ష్మణరావు ,నాయకులు ఎర్రిబాబు ,సర్పంచులు, ఎంపీటీసీలు, మండల స్థాయి అధికారులు, సచివాలయ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు పార్టీ నాయకులు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

11న విశాఖలో "తెలుగువీరలేవరా" విజయోత్సవ సభ



విశాలాంధ్ర - విశాఖ కలెక్టరేట్: తెలుగు శక్తి నేతృత్వంలో ఇటీవల విడుదలై మంచి ప్రజాదరణ పొందిన "తెలుగువీరలేవరా - బాబు కోసం కదలిరా " ఆడియో సాంగ్ విజయోత్సవ సభను నిర్వహిస్తున్నామని తెలుగు శక్తి అధ్యక్షుడు బి.వి.రామ్ తెలిపారు. ఈ నెల 11వ తేదీన ఉదయం 10 గంటలకు అల్లూరి సీతారామరాజు విజ్ఞాన కేంద్రం, దాబాగార్డెన్స్, విశాఖపట్నంలో " తెలుగువీరలేవరా - బాబు కోసం కదలిరా " విజయోత్సవం సభ నిర్వహిస్తారు. దీనికి సంబంధించిన పోస్టర్ ను మాజీ ముఖ్యమంత్రి, తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు చేతుల మీదుగా హైదరాబాద్ లో ఆవిష్కరింపజేశారు.

రోడ్డు ప్రమాదంలో ఇద్దరు మృతి



విశాలాంధ్ర - కూర్మన్నపాలెం: స్టీల్‌ప్లాంట్ టౌన్ షిప్ సెక్టార్ -12 వద్ద రోడ్ మలుపు తిరుగుతూ ఉండగా వేగంగా నడుపుతున్న బైకును అదుపుతప్పి ప్రమాదం జరిగిన ఘటన స్టీల్‌ప్లాంట్ పోలీస్ స్టేషన్ పరిధిలో బుధవారం చోటు చేసుకుంది. గంగవరం ప్రాంతానికి చెందిన ముగ్గురు యువకులు ఒకే బైక్‌పై ఉక్కునగరం మీదుగా పరవాడ వెళ్తుండగా సెక్టార్ 12 వద్దకు వచ్చేసరికి మలుపు తిరిగే సమయంలో విద్యుత్ స్తంభాన్ని బలంగా ఢీకొట్టారు. ఆరిజల్లి సోమష్ (21), కదిరి వాసు (23) అక్కడికక్కడే మృతి చెందగా కే.రాజు తీవ్ర గాయాలతో బయటపడ్డాడు. దీనిపై స్టీల్ ప్లాంట్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తుని కొనసాగిస్తున్నారు.

మరిడిమాంబ పండగకు 10వేల విరాళం

విశాలాంధ్ర - వి.మాడుగుల: మాడుగుల మండల కేంద్రంలోని అంబేద్కర్ కాలనీలో మరిడిమాంబ అమ్మవారి పండగ కార్యక్రమంలో నియోజకవర్గ టిడిపి సీనియర్ నాయకులు పైలా ప్రసాదరావు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా పండుగ నిమిత్తం రూ.10వేలు విరాళంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ ఇంచార్జి పుప్పాల రమేష్, తెలుగుదేశం పార్టీ నాయకులు మరువాడ ఈశ్వరరావు, ఢిల్లీ నానాజీ, వంతల ప్రకాష్, వంతల ఝాన్సీ, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

పరిశోధన పత్రాల ప్రచురణ ద్వారా గుర్తింపు

విశాలాంధ్ర - మధురవాడ: విశ్వవిద్యాలయాలలో పనిచేసే అధ్యాపకులు బోధనతో పాటు పరిశోధనలు జరపడం వాటిని ప్రఖ్యాత జర్నల్స్‌లో ప్రచురణ అయ్యే విధంగా కృషి చేసినప్పుడే అంతర్జాతీయ గుర్తింపు లభిస్తుందని అయితే దీనికి తగినంత ముందస్తు శిక్షణ అవగాహన అవసరమని గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయంలో గురువారం బెంతెమ్ సైన్స్ ప్రచురణ సంస్థ నిర్వహించిన వర్క్‌షాప్‌లో నిపుణులు పేర్కొన్నారు. గీతం నాలెడ్జి రిసోర్స్ సెంటర్‌లో జరిగిన ఈ కార్యక్రమంలో బెంతెమ్ సైన్స్ ప్రచురణ సంస్థ అకడమిక్ రిలేషన్స్ డైరక్టర్ డాక్టర్ గరేత్ డైక్ మాట్లాడుతూ తాము 160కి పైగా ముద్రణ మరియు ఆన్‌లైన్ జర్నల్స్‌ను ప్రచురిస్తున్నామని వీటికి దాదాపు 30 శాతం శాస్త్ర విజ్ఞాన పరిశోధన పత్రాలు భారతీయ విశ్వవిద్యాలయాల నుంచి అందుతున్నాయని వెల్లడించారు. కార్యక్రమంలో బెంతెమ్‌సైన్స్ గ్లోబల్ లైసెన్సింగ్ అధిపతి డాక్టర్ లెటిన్ స్టార్మ్, భారతీయ విభాగం ప్రతినిధి కమల్‌బాబు, గీతం గ్రంధాలయ అధికారి డాక్టర్ సిబప్రసాద్ పాండా వివిధ విభాగాల పరిశోధకులు, అధ్యాపకులు పాల్గొన్నారు.

అధికార పార్టీ అక్రమ ఇసుక తవ్వకాలు

విశాలాంధ్ర - చోడవరం: చోడవరం మండలంలో అధికారులు కన్నెత్తకుండా అధికార పార్టీ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ కరణం ధర్మ శ్రీ అధికారిక లేఖలతో ఇసుక అక్రమ తవ్వకాలు యథేచ్ఛగా కొనసాగుతున్నాయి. గంధవరం నుండి వడ్డాది వరకు రోడ్ పనుల నిమిత్తం ఈ నెల 10 నుండి డిసెంబర్ 15 వరకు ఇసుక తవ్వకాలు కోసం తహసీల్దార్ ను అనుమతులు కోరుతూ స్థానిక ఎమ్మెల్యే లేఖ రాశారు. ఇదే అదునుగా భావించిన అధికార పార్టీ నేతలు, కాంట్రాక్టర్స్ ముందుగానే రెవెన్యూ, పోలీస్ అధికారుల కళ్ళు కప్పి శారదా నదిలో జె.సి.బి.యంత్రాలతో యదేచ్ఛగా ఇసుక అక్రమంగా తవ్వకాలు సాగిస్తున్నారని ప్రజా సంఘాలు, స్థానికులు ఆరోపిస్తున్నారు. ఎమ్మెల్యే లేఖ కంటే ముందుగానే చేపడుతున్న ఇసుక అక్రమ తవ్వకాలు పై ప్రభుత్వ రెవెన్యూ, మైనింగ్, పోలీస్, నీటి పారుదల శాఖ అధికారులు కన్నెత్తి చూడక పోవడం వెనుక కారణాలు కాన రాలేదు. స్థానిక అధికారులు తెర వెనుక మామూళ్ల కు అలవాటు పడ్డారని గ్రామస్థులు ఆరోపిస్తున్నారు. దీనిపై ఉన్నతాధికారులు తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.

రాబోయే ఎన్నికల్లో మళ్లీ జగనన్నే ముఖ్యమంత్రిగా రావాలి

విశాలాంధ్ర - చింతపల్లి :- రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకుని చేపడుతున్న రాష్ట్రానికి జగనన్న ఎందుకు ముఖ్యమంత్రిగా కావాలి అనే నినాదంతో అల్లూరి జిల్లా అధ్యక్షురాలు, పాడేరు శాసనసభ్యురాలు కే భాగ్యలక్ష్మి ఆధ్వర్యంలో మా నమ్మకం నువ్వే జగనన్న అనే కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమాన్ని పురస్కరించుకుని పాత బస్టాండ్ కూడలిలోని వైయస్సార్ విగ్రహానికి స్థానిక ఎంపీపీ కోరాబు అనూష దేవి జడ్పిటిసి సభ్యుడు పోతురాజు బాలయ్య సర్పంచ్ ల ఫోరం అధ్యక్షురాలు దురియా పుష్పలత, మండల అధ్యక్షుడు మోరి రవిలతో కలిసి వైయస్సార్ విగ్రహానికి ఆమె పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం మా నమ్మకం నీవే జగనన్న అనే నినాదంతో గడచిన నాలుగేళ్ల లో అభివృద్ధి, సంక్షేమాలను వివరించిన మాట్లాడుతూ గత ప్రభుత్వాల పాలన లా కాకుండా కుల, మత, రాజకీయ పార్టీలకతీతంగా సంక్షేమ పథకాలను అందించిన ఏకైక ప్రభుత్వం వైకాపా అన్నారు. పైసా లంచం లేకుండా ప్రతీ అవసరానికి ప్రభుత్వ అధికారులు, కార్యాలయాలు చుట్టూ తిరిగే విధానం లేకుండా నేరుగా ప్రజల వద్దకే పథకాలు అందాలంటే మళ్ళీ ఆంధ్రా లో ముఖ్యమంత్రి గా జగనన్నే రావాలని, ఆయన వస్తే గాంధీజీ కలలు కన్న స్వరాజ్యం, గ్రామ సచివాలయాలు ద్వారా సహకారం కాగల తిని ఆమె అభిప్రాయం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

ఏయూతో శ్రీలంక వర్సిటీ ఎంఓయూ

విశాలాంధ్ర - విశాఖ సిటీ: ఆంధ్రవిశ్వవిద్యాలయంతో శ్రీలంకకు చెందిన జయవర్ధనపుర విశ్వవిద్యాలయం అవగాహన ఒప్పందం చేసుకోనుంది. దీనిపై ఈ రోజు ఏయూ పాలక మండలిసమావేశ మందిరంలో నిర్వహించిన సమావేశంలో ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి వర్చువల్ విధానంలో శ్రీలంకలోని శ్రీ జయవర్ధనపుర విశ్వవిద్యాలయం ప్రతినిధులతో సమావేశమయ్యారు. ఏయూలో పాలి, బుద్ధియన్ స్టడీస్ కోర్సుల నిర్వహనకు సంబందించిన సిలబస్ తయారీ, బోధన సిబ్బంది, పరీక్షల నిర్వహణ, మూల్యాంకన విధానం తదితర అంశాలను చర్చించారు. సిలబస్ సమగ్రంగా చర్చించి ఖరారు చేయాలన్నారు. అనంతరం డిసెంబర్ 9వ తేదీన ఏయూలో ఎంఓయూ చేసుకునే దిశగా చర్యలు చేపట్టాలన్నారు. జయవర్ధనే విశ్వవిద్యాలయం వీసీ, ఇతర అధికారులు, ఆచార్యులను ఏయూ పూర్వవిద్యార్థుల వార్షిక సమావేశానికి ఆహ్వానించారు. అదే రోజున వేదికపై ఎంఓయూ చేసుకోవాలని ప్రతిపాదించారు. ఆంధ్రవిశ్వవిద్యాలయం గ్రంధాలయంలో పురాతన తాళపత్రాలు ఉన్నాయని, వీటిలో కొన్ని పాలి భాషలో రచించినవి ఉన్నాయని, వీటిపై అధ్యయనం చేయాలని, పరిశోధనలను ప్రోత్సహిస్తామని ఏయూ వీసీ తెలిపారు. ఏయూను సందర్శించే సమయంలో గ్రంధాలయంలోని తాళపత్రాలను పరిశీలించాలని సూచించారు. సదస్సులో ఏయూ రెక్టార్ ఆచార్య కె.సమత, రిజిస్ట్రార్ ఆచార్య ఎం.జేమ్స్ స్టీఫెన్, ఓఎస్డి ఆచార్య వి.కృష్ణమోహన్, శ్రీలంక వర్సిటీ వీసీ ఆచ్యా ఎం.పద్మలాల్, కోర్సు సమన్వయకర్త డాక్టర్ నిమాలీ తక్షశిల,యోగావిభాగం సంచాలకులు ఆచార్య ఓ.ఎస్.ఆర్ భానుకుమార్, ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్ ఏ.నరసింహా రావు, ఏయూ కళాశాలల ప్రిన్సిపాల్స్ తదితరులు పాల్గొన్నారు.